న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com
www.news9-india.com

సంపుటి : 19 | సంచిక : 10 | వెల : 4 | ఆదివారం 22 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

నా వ్యక్తిత్వాన్ని
దెబ్బతీసే ప్రయత్నం

- తనపై ఆరోపణలన్నీ సత్యదూరం - థియేటర్ నాకు గుడి లాంటిది
- అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది - ఆరోజు జరిగిన ఘటన తెల్లారి తెలిసింది
- బాధిత కుటుంబానికి అండగా ఉన్నాం - మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ

హైదరాబాద్,డిసెంబర్21: థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అయితే ఈఘటనతో కుంగిపోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచినా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అనంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

కువైట్ ఓ మినీ
ఇండియా

ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ

కువైట్,డిసెంబర్21: పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది.

పరస్పర విశ్వాసంపైనే భార్యాభర్తల బంధం

సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,డిసెంబర్21: వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

- టికెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ
- రూవంతి కుటుంబాన్ని ఆదుకోని అల్లు అర్జున్
- ఆ కుటుంబానికి 25 ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్21 సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు.

రైతుబంధుపై
వాడీవేడీ చర్చ

- కెటిఆర్ తీరుపై విరుచుకుపడ్డ అధికార ఎమ్మెల్యేలు
- పాలమూరును ఎండబెట్టిన ఘనులని జూపల్లి విమర్శలు
- అభివృద్ధి నిరూపిస్తే రాజానామాకు సిద్ధమని సవాల్

హైదరాబాద్,డిసెంబర్21: పాలమూరు ప్రాజెక్టులపై గత బిఆర్ఎస్ అబద్దాలుచెబుతోందని, ఒక్కరాకు నీరందించినట్లు నిరూపించినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్ నేతలు ఆరితేరారరని మండిపడ్డారు. నిజాలు చెప్పడానికి ధైర్యం కావాలన్నారు. పాలమూరును ఎండబెట్టి ఇవ్వాళ నీతులు చెబుతున్నారని అన్నారు. దమ్ముంటే నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని అన్నారు. రైతులను మోసం చేసి వారి గురించి మాట్లాడుతున్నారని అదికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా కెటిఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు వారి గురించి కెటిఆర్ కన్నీరు ఒలకబోస్తున్నారుని పెద్దపల్లి ఎమ్మెల్యే మండిపడ్డారు.కౌలురైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మరో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాళేశ్వరం పేరుతో కరీంనగర్‌కు చుక్కనీరు రాలేదన్నారు. కాళేశ్వరం పేరుతో అడ్డంగా దోచుకున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గతంలో కట్టిన ప్రాజెక్టులే శరణ్యమయ్యాయని అన్నారు. అంతకుముందు రైతుభరోసాపై కెటిఆర్ మాట్లాడగా పలువురు సభ్యులు తీవ్ర విమర్శలు గుప్పించారు. కెసిఆర్ పాలనపై మండిపడ్డారు.

పుష్పా-2 ఘటన ఎంతో
కలిచివేసింది...

- కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు
- సమాజం ఎటువైపు పోతుంది..
- హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి
- హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?
- ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం :
- తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు
- అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్21: సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా

లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

రైతుభరోసాపై తుది
నిర్ణయం తీసుకోలేదు

స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్21: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. 'మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచాం. భారాస ఏది చెబితే.. అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం. పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే.. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాం' అని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

అసెంబ్లీ సమావేశాలు 7వరోజు ప్రారంభమయ్యాయి.
ఉదయం శాసనసభ ప్రారంభం కాగా స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా
- సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్21: రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్ప కాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు.

కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

- వరుసదాడుల్లో భారీగా మాదకద్రవ్యాల పట్టివేత
- న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల డేగకన్ను

హైదరాబాద్,డిసెంబర్21: మరికొద్దిరోజుల్లో న్యూఇయర్ రాబోతోండగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. ఇటీవలి కాలంలో వరుసగా డ్రగ్స్ పట్టివేతలు కలకలం రేపుతున్నాయి. అయితే న్యూఇయరే టాగ్గంట్‌గా కొందరు డ్రగ్ పెడ్లర్‌లు.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగానికి ప్రయత్నిస్తుంటారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి పలు విధాలుగా డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చేందుకు యత్నించారు. అయితే వారి చర్యలను పోలీసులు ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ వచ్చారు. డ్రగ్స్ సరఫరాపై గత కొద్దిరోజులుగా నిఘా పెట్టిన పోలీసులు.. పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. డ్రగ్స్‌తో పాటు గంజాయి, హెరాయిన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఇదిలా ఉండగా.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ అంశంపై నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా డ్రగ్స్‌పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. కొత్త సంవత్సరాన్ని ఎంతో ఘనంగా ఆహ్వానించేందుకు ఎన్నో ఈవెంట్లు చేస్తుంటారు. న్యూఇయర్ వేడుకలను ఎంతో గ్రాండ్‌గా నిర్వహిస్తుంటారు. పెద్ద పెద్ద ఈవెంట్లను ఏర్పాటు చేస్తుంటారు.లోకల్ పోలీసులతో కోఆర్డినేట్ చేసుకుంటూ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గత 15 రోజుల్లో నాలుగున్నర కోట్ల డ్రగ్స్‌ను పట్టుకున్నామని.. 266 డాగ్స్‌తో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేశామని చెప్పారు. 100 మీటర్ల దూరంలో ఓ ఇంటిపై పెంచుతున్న గంజాయి మొక్కలను కూడా డాగ్స్ గుర్తించాయన్నారు.



రైతు బంధు ఇస్తే...
అసలు చర్చ ఎందుకు..?

వివిధ కొర్రీలతో రైతులకు ఎగమానం పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర : కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 21: రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

ప్రపంచంలో ప్రతి మనిషి 60 దాటారంటే మీరు చాలా అదృష్టవంతులు

ఎందుకంటే 100 కి 11 మంది మాత్రమే 60 దాట గలుగుతున్నారు. ఏడు మంది మాత్రమే 65 దాటి 70 చేర గలుగు తున్నారు. మీరు ఆనందంగా ఉండడానికి పది చిట్కాలు

1. దప్పిక అనిపించినా లేకున్నా నీరు తాగుతూ ఉండాలి. రోజు కనీసం రెండు లీటర్ల నీళ్లు తాగాలి.
2. ఆడతారో, తిరుగుతారో, నాట్యం చేస్తారో మీ ఇష్టం కదులుతూ ఉండండి. లేకపోతే కీళ్ల న్నీ బిగుసుకుపోతాయి . 3 . బ్రతకడానికి తినండి తినటానికి బ్రతకకండి పిండి పదార్థాలు బాగా తగ్గించి ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న పోషకాహారం తినండి. ముఖ్యంగా రాత్రిపూట పిండి పదార్థాలు బాగా తగ్గించాలి. 4. వీలైనంత వరకు నడవండి లేదా సైక్లింగ్ చేయండి 100 నుంచి 200 మీటర్ల దూరం వాహనం వాడకండి, నడవండి. అపార్ట్మెంట్లో ఉండే వాళ్ళు ఎలివేటర్ వాడొద్దు రైల్వేస్టేషన్లలో ఎస్క లేటర్లు వాడొద్దు వాహనాలు వాడొద్దు. మెట్లు ఎక్కండి రాంప్ పై నడవండి. 5. కోపం తగ్గించండి. తక్కువ మాట్లాడండి. మీ నివాస ప్రాంతంలో " కోప నిషేధ స్థలం " బోర్డు పెట్టండి. అది మీకు కోపం రాకుండా ఉంచుతుంది. మీ చుట్టూ ఉన్నవారికి కూడా గుర్తు చేస్తూ ఉంటుంది.
6. ధనం పై వ్యామోహం వదిలిపెట్టండి జీవనానికి అవసరమైనంత వరకు మాత్రమే సంపాదించాలి డబ్బు వెంట మీరు పరిగెత్తకండి డబ్బు మీ వెంట పరిగెత్తాలి . 7 మీరు కోరుకున్నది దక్కకపోతే బాధపడకండి. నిన్ను నీవు దూసించుకో వద్దు. దానిని మర్చిపోండి. 8 డబ్బు, తెలివి, సౌందర్యం, అధికారం, కులం, పదవి వీటి వల్ల అహంకారం పెరుగుతుంది. దీనిని వదిలిపెట్టాలి దీనికోసం పై వాటిపై నియంత్రణ సాధించాలి. వినయంగా ప్రజలతో ప్రేమగా ఉండాలి. ఆనందంగా నవ్వుతూ గడపాలి అప్పుడే నువ్వు ఆరోగ్యంగా ఆనందంగా ఉంటావు. జుట్టు గురించి ఆందోళన వద్దు. కాళ్లు అనుమతించి నంతకాలం యాత్రలు చేయండి ఆనందంగా ఉండండి తెల్లజుట్టు వార్ధక్యానికి సంకేతం కాదు. 10. అందరితో స్నేహంగా కలిసి మెలిసి ఉండండి ఒక్కోక్కప్పుడు చిన్నవారే మనకు ఎన్నో విషయాలు నేర్పిస్తారు . నేను పెద్దవాడిని అందరు నాకు నమస్కరించాలి, గౌరవించాలి అని ఆశించకండి నిశ్చబ్దంగా ఉన్న వారిని కూడా ఆప్యాయంగా పలకరించండి.ఏ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రతి రోజు సమయం దొరికితే బ్యాడ్‌మింటన్ షటిల్ నాల్గు గేమ్‌లు ఒక గంటలో పూర్తి చేస్తారు. మంచి వ్యాయామము జరుగుతుంది.

ఈ 10 చిట్కాలు పాటించండి.

గమనించండి మన జీవితం ఎంత హాయిగా, ఆనందంగా, యవ్వనంగా గడిచి పోతుందో ఆలోచన చేయండి ఆచరించండి ఆదర్శంగా ఉండండి. మీ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.వరంగల్

కూనూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాల్గొన్న పాఠశాలది పూర్వ విద్యార్థి, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

వర్ధన్నపేట, డిసెంబర్ 21 (న్యూస్ 9):-స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం జఫర్ గడ్ మండలం కూనూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థి, వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కునూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని మీ అందరినీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. 50ఏళ్ళ పూర్వ విద్యార్థులను అందరినీ ఏకం చేసి ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. 1982-83వ సంవత్సములో ఇదే పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ వేడుకలతో మళ్ళీ ఒకసారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ గ్రామంతో,పాఠశాలతో విడదీయలేని అనుబంధం ఉంది, వినయం, విధేయత, బంధాలు, అనుబంధాలు నేర్పిన పాఠశాలను ఎన్నటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప మధుర స్మృతులను నెమరు వేసుకోవడం చెప్పలేని అనుభూతి. ఈ పాఠశాలలో చదువుకొని వ్యాపారంలో, రాజకీయంలో స్థిరపడిన తర్వాత పేద విద్యార్థులకు అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ (ఈ జి ఎఫ్) ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహించాను. ఎమ్మెల్యే గా 10ఏళ్ళు ఉన్న సమయంలో మనబడి- మన బాధ్యత పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్, అల్పాహారం అందించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.ఉపాధ్యాయులను సన్మానించుకోవడం, యువతకు ఉచిత కోచింగ్ ఇవ్వడం తో పాటు జాబ్ మేళాలు నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడ కూడా చేయని విధంగా ఇంత పెద్ద ఎత్తున చక్కటి కార్యక్రమం నిర్వహించిన నా సోదరులు, మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ గంకిడి వెంకటేశ్వర రెడ్డి, చిన్ననాటి మిత్రులు, పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన మండల నాయకులు

వర్ధన్నపేట, డిసెంబర్ 21 (న్యూస్ 9):- తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమింపబడిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి ని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు ,అనంతరం మండలంలో రైతులు పండించే పంటల వివరాలు భూముల స్వభావం గురించి మండల నాయకులు చైర్మన్ కు వివరించారు ,మండలంలో విత్తన అభివృద్ధి పంటల కోసం సహకారం అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్ నాయక్ ,మోహన్ నాయక్ రవి, చిరంజీవి పాల్గొన్నారు

భద్రది కొత్తగూడెం ఉమ్మడి ఖమ్మం జిల్లాల బార్ అండ్ వైన్స్ కల్తీ మాద్యం వ్యాపారం జూరుగా సాగుతుంది

సిండికేట్ గా ఏర్పాడి ఆదివాసీ లంబాడి మండలలో జోరుగా సాగుతుంది

డిసెంబర్.23 నుండి జనవరి 20 తారీకు వరకు కల్తీ మద్యం నివారణ కొరకు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా అధికారి గారికి పూర్తి బాధ్యతలు ఇవ్వాలి

రాష్ట్రంలో కానీ జిల్లాలో గాని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు తొలగించచలి నాణ్యమైన మద్యం కల్తీ ఈ రాష్ట్రంలో సరఫరా కాటానికి వీలు లేకుండా నాణ్యమైన మద్యం మున్సిపల్ లో గాని ఏజెన్సీఅన్నీ మండల లో సరఫరా కాకుండా నివారణ కోసం ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు పాటించకుండా ఖాతరుగా కల్తీ మద్యం సరఫరా వల్ల ఒక్కొక్క జిల్లాకి నాలుగు నుంచి 500 వందల కోట్లు అక్రమ కల్తీ మద్యం వ్యాపారం సంపాదన జరుగుతుంది కావున ఈ రాష్ట్ర తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం వాణికి విన్నపంఈ వన్ మంత్ పై అధికారుల పూర్తి బాధ్యతలు ఇవ్వాలి అనీ %ఎన్నూ% పెద్దలకు పక్షనా పోరాడుతుంది దుకాణాల్లో పనిచేసే కార్మికులకు సరియైన జీతభత్యాలు లేవు ఈపీఎఫ్ కటింగ్ లేదు ఈ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ కమిషనర్ గారు తమరు డిపార్ట్మెంట్ నుంచి ఐదెంటి కార్డు జారీ చేస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారిని ప్రభుత్వం వారి కుటుంబాన్నిఆదుకోవాలని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ గారు జిల్లా ఎస్పీ గారుకి రాష్ట్ర ప్రభుత్వం అదేషాలు జిల్లాఅధికారులకు పోలీస్ డిపార్ట్మెంట్ ఈ రాష్ట్ర ప్రభుత్వం %+ూ% జారీ చేయాలి అధికారులు ఈ తెలంగాణ రాష్ట్రలో కల్తీ మద్యం తాగుతూ అమాయక ఆదివాసి లంబాడీలు పూర్తిగా కిడ్నీ వైద్యదులు గుండె స్వశాకోశ నరాళ్ల మేదదు క్కళ్ళు తిరగటం ఈ సంబడిచిన వ్యాదులు ఈ కల్తీ మధ్య వాళ్ళ గిరిజన ఆదివాసీ ప్రజలకు వస్తున్నాయి దుకాణంలో పనిచేసే కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వైన్స్

నల్లబెల్లి లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

వర్ధన్నపేట,డిసెంబర్21(న్యూస్ 9):- క్రీస్తు చూపిన మార్గంలో మానవులంతా నడుచుకోవాలని బిశప్ డేనియల్‌అన్నారు.శనివారం నల్లబెల్లి లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅధితిగా హాజరై న కాజీపేట ఏకేసియా మిని స్ట్రీస్ వ్యవస్థాపకులు బోధకులు దైవ జనులు బిషప్ డానియేల్ డి కళ్యాణపు ప్రసంగించారు. లోక కళ్యాణం కోసం యేసు ప్రభు కన్యక గర్భ మందు జన్మించడాని తెలిపారు.నల్లబెల్లి గ్రామంలో ఏక్లేసియా ప్రార్ధన మందిరములో పాస్టర్ సుమన్ ఆధ్వ ర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించమన్నారు. పాస్టర్ కొండేటి సుమన్ సంఘపెద్దలు అబ్రాహాము, ఎలియా, ప్రవిన్, కరుణాకర్, భాస్కర్, అనిల్, కొమురయ్య,యాకయ్య, విజయ, రాణి, కృష్ణవేణి, రజిత, స్వరూప, అన్న పూర్ణ,క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేదవాని సొంతింటి కల సాకారం

-ఇల్లందలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వేలో అధికారులు, కమిటీ సభ్యులు

వర్ధన్నపేట,డిసెంబర్21(న్యూస్ 9):- ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ సర్వే లో పాల్గొని అర్జీదారుల స్థలాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.సర్వేకు వచ్చే అధికారులకు గ్రామ ప్రజలు సహకరించి పూర్తి వివరాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, తాటికాయల మంజుల,ఎద్దు రాజేంద్రప్రసాద్,జోగుల పరుశురాములు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పనిసరి

-అయోడిన్ లోపంతో అనేక రుగ్మతలు ఎదుర్కొంటున్న గర్భిణీ స్త్రీలు,బాలింతలు

వర్ధన్నపేట,డిసెంబర్21(న్యూస్ 9):- అయోడిన్ ఉప్పు లోపం వల్ల,థైరాయిడ్,గాయిటర్ లాంటి వ్యాధులు వస్తాయని,గర్భిణీ స్త్రీ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని డిడబ్ల్యూఓ రాజమణి తెలిపారు. శనివారం వర్ధన్నపేట ప్రాజెక్టు పరిధిలోని వర్ధన్నపేట ఐసీడీఎస్ కేంద్రంలో ఐటిసి,ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా సహకారంతో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు అయోడిన్ లోపం,రుగ్మతలు,పౌష్టికాహారం యొక్క ఆవశ్యకత పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ రాజమణి మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల గర్భిణీ స్త్రీలు,బాలింతలు, కౌమార బాలబాలికలు అనేక రుగ్మతలు ఎదుర్కుంటున్నారని అన్నారు.మన పెరటి తోటలో సీజనల్ గా దొరికే పండ్లు,కూరగాయలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తినాలని సూచించారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కెఎంసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.వి.అనూష పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు అయోడిన్ ఉప్పు లోపం వల్ల,థైరాయిడ్,గాయిటర్ లాంటి వ్యాధులు వస్తాయని తెలిపారు.ప్రతి తల్లి తను ఆరోగ్యంగా ఉంటూ కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలని కోరారు.బాలింత స్త్రీలు తీసుకునే ఆహారం పైనే బిడ్డకు ఇచ్చే పాలు ఆధారపడి ఉంటాయి.ఈ సమావేశంలో సీడీపీఓ దెబోర,పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ కార్తీక్,గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజషన్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు,వర్ధన్నపేట ఓఆర్డబ్ల్యూ పంజా నరేష్,గీసుగొండ శివ,సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్స్,తదితరులు పాల్గొన్నారు.

రాజోలి లో సెమీ క్రిస్మస్ సెలెబ్రేషన్స్

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా యేసు క్రిస్తు జన్మదినం ను పురస్కరించుకొని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి)జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఆర్. పి. జయప్రకాశ్ సారద్యం లో సెమీ క్రిస్మస్ సెలెబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ముందుగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు కాండిల్స్ వెలిగించారు. క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. యేసుక్రీస్తు చూపిన దయ, జాలి, ప్రేమ, లను మనం కూడా ఇతరుల పట్ల చూపాలని ఆయన అన్నారు. వైద్య వృత్తిపరంగా మనం రోగుల కు సేవలు చేయాలని మానవత్వం చాటాలని ఆయన సిబ్బంది ని కోరారు. హ్యాపీ హ్యాపీ క్రిస్మస్, మెర్రి మెర్రి క్రిస్మస్ అంటూ నినాదాలు చేస్తూ తమ సంతోషం ను పంచుకున్నారు. అందరికీ క్రిస్మస్ కేక్ ను, ఫలాహారం ను పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు రంజిత్ కుమార్, హెలెన్, రామకృష్ణ, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

భారతదేశం గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్

- అల్ఫోర్స్ హైస్కూల్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి
- అల్ఫోర్స్ లో ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

వర్ధన్నపేట,డిసెంబర్21(న్యూస్ 9):-శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని, భారతదేశం గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త అని పాఠశాల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్ లో (సీబీఎస్ఇ)) వేడుకగా నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ వేడుకలకు చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

విద్యార్థులకు గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని,గణిత శాస్త్రం ద్వారా వారు వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధించగలిగే అవకాశం ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి సాధన చేసి,పట్టు సాధించి,విజయావకాశాలను మెరుగుపరచుకొని సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని సూచించారు.చిన్ననాటి నుండే శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రం పట్ల మక్కువ పెంచుకోవడమే కాకుండా వాటిలో నైపుణ్యం పొంది అనేక మార్గదర్శక సూత్రాలను రూపొందించి నేటికీ ప్రపంచంలో వారి సూత్రాలను అమలుపరచడం వారి కృషికి నిదర్శనమని అన్నారు.భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవ ప్రకటించి వారి సేవలకు గుర్తింపు ఇచ్చారని కొనియాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ అడుగుజాడల్లో పయనించి ప్రతిభను కనబరిచి అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆలోచింపజేశాయి.అదే విధంగా గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పిహెచ్ఎస్ ల్యాబర్తిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

వర్ధన్నపేట,డిసెంబర్21(న్యూస్ 9):-జడ్పిహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ లోప్రధానోపాధ్యాయులు,గణిత ఉపాధ్యాయులు బాల కిషన్ ఆధ్వర్యంలోశ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు వివిధ రకాల గణిత పరికరాలను గణిత సూత్రాల చార్ట్స్ లను ప్రదర్శించారు.శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర విశేషాలపై వ్యాసరచన పోటీ,క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులను ప్రశంసించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు కుమార్,వెంకటస్వామి, మాధురి,నాగరాజు,శివకుమార్,ప్రభాకర్,భూక్య హరిలాల్,విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లలో 1445 చ. కిమీ పెరిగిన అటవీ విస్తీర్ణం

న్యూఢిల్లీ: దేశంలో అటవీ విస్తీర్ణం గడిచిన మూడేళ్లలో సుమారు 1445 చదరపు కిలోమీటర్లు పెరిగినట్లు తాజా రిపోర్టు పేర్కొన్నది. దీంతో దేశంలో మొత్తం గ్రీనరీ ఏరియా 25.17 శాతానికి చేరుకున్నట్లు ప్రభుత్వ డేటా తెలిపింది. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్(ఐఎస్ఎఫ్ఆర్) ను శనివారం రిలీజ్ చేశారు. కార్బన్ వ్యర్థాలను 2.29 బిలియన్ టన్నులు తగ్గించినట్లు ఐఎస్ఎఫ్ఆర్ రిపోర్టులో పేర్కొన్నారు.అదనంగా మరో మూడు బిలియన్ల టన్నుల కార్బన్‌ను 2030 నాటికి తగ్గించేందుకు ప్లాన్ చేసినట్లు
ఆ రిపోర్టులో వెల్లడించారు. 2021లో 7,13,789 చదరపు కిలోమీటర్లు ఉన్న అటవీ విస్తీర్ణం .. 2023లో 7,15,343 చదరపు కిలో మీటర్లు పెరిగిందని నివేదికలో తెలిపారు. చెట్ల విస్తీర్ణం 1289 కిలోమీటర్ల పెరిగినట్లు నివేదికలో చెప్పారు.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణ ప్రారంభం

అమరావతి : దుర్గామల్లికార్జున స్వామి కొలువుదీరిన విజయవాడ ఇంద్రకీలాద్రిపై భవానీ విరమణ దీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. దేవస్థానం అర్చకులు హోమగుండం వెలిగించి దీక్ష విరమణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు.ఈనెల 25 వరకు దీక్ష విరమణ కార్యక్రమాలుంటాయని ఆలయ అధికారులు వివరించారు. భవానీ భక్తుల సౌకర్యం కోసం ఆలయ అధికారులు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. భవానీ భక్తుల దీక్షల విరమణ సందర్భంగా ఈనెల 25 వరకు అన్ని ఆర్జిత సేవలు, టికెట్ల దర్శనాలు రద్దు చేసినట్లు ఆలయ ఈవో వెల్లడించారు.5 రోజుల పాటు మండల, అర్ధమండల దీక్షలు ధరించిన ఆరు లక్షల మంది భవానీలు ఇంద్రకీలాద్రికి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చివరి రెండురోజుల్లో రోజుకు లక్ష నుంచి రెండు లక్షల మంది వరకూ భవానీలు వస్తారని భావిస్తున్నారు.భక్తులకు అమ్మవారి ప్రసాదం విక్రయించేందుకు 14 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇంద్రకీలాద్రి దిగువున 11, కొండపైన ఒకటి, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్‌లో ఒక్కొక్కటిగా ఏర్పాటు చేశారు. భక్తుల కోసం 20 లక్షల లడ్డూ ప్రసాదం తయారు చేశారు. భవానీ భక్తులు కృష్ణా జల్లు స్నానాలు చేసేందుకు సీతమ్మ వారి పాదాల వద్ద 500, పున్నమి ఘాట్ వద్ద 200, భవానీ ఘాట్ వద్ద 100 షవర్లను ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద సుమారు 4వేల మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఢిల్లీలో ఆప్‌కు షాక్..!

హైదరాబాద్ :అసెంబ్లీ ఎన్నికల ముందు దేశ రాజధాని ఢిల్లీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలు బల్బీర్ సింగ్ సుఖ్‌బీర్ దలాల్ రాజీనామా చేసి బీజేపీ చేరారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆశీశ్ సూద్ కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర సమక్షంలో ఆ ఇద్దరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.బల్బీర్ సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. బీజేపీ ప్రభుత్వం తన సూచనను పరిగణలోకి తీసుకోవడం లేదని, ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్‌లను నియమించడం లేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పనీ సరిగా చేయడం లేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు.కాగా, ఢిల్లీలో వచ్చే ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నుంచి, ముఖ్యమంత్రి అతిషి కల్కాజీ నుంచి, మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి, గోపాల్ రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలో దిగనున్నారు.

8 సార్లు పల్టీలు కొట్టిన కారు.. తర్వాత ఏం జరిగిందంటే?

జైపూర్: హైవేపై వేగంగా వెళ్లిన కారు అదుపుతప్పింది. రోడ్డుపై 8 సార్లు పల్టీలు కొట్టింది.అయితే అదృష్టవశాత్తు ఆ కారులో ప్రయాణించిన ఐదుగురు వ్యక్తులకు చిన్నగా యమైనా కాలేదు. పైగా అక్కడున్న వారిని టీ అడిగారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం కొం దరు వ్యక్తులు నాగౌర్ నుంచి బికనీర్ వెళ్లేందుకు ఎస్‌యూవీలో ప్రయాణించారు. అయితే హైవేపై వేగంగా వెళ్తున్న ఆ కారు ఒక మలుపు వద్ద అదుపుతప్పింది. డ్రైవర్ స్టీరింగ్‌పై కంట్రోల్ తప్పడంతో ఆ కారు రోడ్డుపై ఎనిమిది సార్లు పల్టీలు కొట్టింది. రహదారి పక్కన ఉన్న కారు షోరూమ్ గేట్‌ను బలంగా ఢీకొట్టి ఆగింది.కాగా, కారు పల్టీలు కొడుతుండగా డ్రైవర్ కిందకు దూకేశాడు. కారులోని మిగతా నలుగురు వ్యక్తులు ప్రమాదం తర్వాత కిందకు దిగారు. అయితే అదృష్టవశాత్తు ఎవరికీ కూడా చిన్న గాయమైనా కాలేదు. ఈ సంఘటన తర్వాత కారు షోరూమ్‌లోకి వెళ్లిన ఆ వ్యక్తులు తమకు టీ ఇవ్వాలని అడిగినట్లు అక్కడున్న ఆ ఏజెన్సీ అధికారి తెలిపారు. కారు ఎనిమిది సార్లు పల్టీలు కొట్టినప్పటికీ అందులో ప్రయాణించిన వ్యక్తులు అద్భుతంగా ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు చెప్పారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

విశాఖలో 11 మంది బాలికల అక్రమ రవాణాను అడ్డుకున్న రైల్వే పోలీసులు

అమరావతి : ఒడిస్సా నుంచి అక్రమంగా బాలికలను రవాణా చేస్తున్న 11 మందిని విశా ఖ రైల్వే పోలీసులు కాపాడారు. శనివారం ఉద యం కిరండో నుంచి విశాఖకు వచ్చిన ఎక్స్ ప్రెస్ రైలులో ఇద్దరు మేజర్లు సహా 11 మంది బాలికలను అనుమానస్పదంగా గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు.రవి అనే నిందితుడు నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి బాలికలను తరలిస్తున్నట్లు గుర్తించిన అదుపులోకి తీసుకున్నారు.

నేడు చాలా ప్రత్యేకమైన రోజు.. పగలు కేవలం 8 గంటలు మాత్రమే..!

హైదరాబాద్ :నేడు డిసెంబర్ 21 ప్రస్తుతం ఈ డేట్ హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఎందుకంటే ఇవాళ చాలా ప్రత్యేకమైన రోజు అంట. ఆకాశంలో అద్భుతం జరగబోతోందని అంటున్నారు. ఆ అద్భుతం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..సాధారణంగా ఒక రోజులో ఎన్ని గంటలు ఉంటాయి..? 24 గంటలు అని అందరికీ తెలుసు. అందులో పగలు 12 గంటలు, రాత్రి 12 గంటలు ఉంటుంది. ఉదయం 6 గంటలు సూర్యుడు ఉదయిస్తే.. సాయంత్రం 6 గంటలకు అస్తమిస్తాడు. ఇక శీతాకాలంలో మాత్రం ఇందులో కాస్త మార్పులు ఉంటాయి. పగటిపూట తక్కువగా.. రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. సూర్యుడు తొందరగా అస్తమించి చీకట్లు కమ్మేస్తుంటాయి. సాధారణంగా ఇలా జరిగే ప్రక్రియను అయానంతం సోల్?స్టీస్ అంటారు.అయితే, ఇవాళ సాధారణ రోజుల కంటే పూర్తి భిన్నంగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పగలు కేవలం 8 గంటలు మాత్రమే ఉండనుంది తొందరగా చీకటి పడుతుందంట. దాదాపు 16 గంటలపాటూ రాత్రిని చూడబోతున్నామంట. ఇవాళ అత్యంత తక్కువ పగలు, సుదీర్ఘమైన రాత్రి ఉంటుందని శాస్త్రవేత్తలు



చెబుతున్నారు.శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజున సూర్యుని నుండి భూమికి దూరం ఎక్కువగా ఉంటుంది. అలాగే చంద్రకాంతి భూమిపై ఎక్కువ కాలం ఉంటుంది. శీతాకాలపు అయనాంతం ఏర్పడిన రోజున భూమి దాని ధ్రువం వద్ద 23.4 డిగ్రీల వంపులో ఉంటుంది. ఈ సహజ మార్పు కారణంగా 2024, డిసెంబరు 21న ఈ ఏడాదిలో అత్యంత తక్కువ పగలు, సుదీర్ఘమైన రాత్రి ఏర్పడుతుంది. భూమి దాని అక్షం మీద తిరిగే సమయంలో దక్షిణ అర్ధగోళంలో భూమి నుండి సూర్యుడి దూరం గరిష్టంగా ఉన్న రోజున అయనాంతం వస్తుంది. ఇలా ఏటా రెండుసార్లు జరుగుతుంది.
శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజు, తేదీ ఏటా మారుతూ ఉంటుంది. అయితే అది డిసెంబర్ 20- 23 తేదీల మధ్యనే వస్తుంటుంది. డిసెంబర్ 21న భూమికి సూర్యునికి గరిష్ట దూరం ఉండటం వల్ల సూర్యకిరణాలు అలస్యంగా భూమిని చేరుతాయి. ఈ కారణంగా ఉష్ణోగ్రతలో స్వల్ప తగ్గుదల కూడా కనిపిస్తుంది. దీంతో శీతాకాలంలో ఏర్పడే అయనాంతంపై పలు దేశాలలోని ప్రజలు పలురకాల నమ్మకాలను పాటిస్తుం టారు. చైనాతో పాటు ఇతర తూర్పు ఆసియా దేశాల్లో, బౌద్ధమతంలోని యిన్, యాంగ్ శాఖకు చెందిన ప్రజలు శీతాకాలపు అయ నాంతం ఐక్యత, శ్రేయస్సును అందించే రోజుగా భావిస్తారు. ఉత్తర భారతదేశంలోని ప్రజలు శ్రీకృష్ణునికి నైవేద్యం సమ ర్పించి, గీతాపారాయణం చేస్తారు. రాజస్థాన్‌లోని పలు ప్రాం తాల్లో పుష్య మాస పండగను ఘనంగా జరుపుకుంటారు. సూర్యుడి ఉత్తరాయణ ప్రక్రియ శీతాకాలపు అయనాంతం నుంచి మొదలవుతుంది. అందుకే మన దేశంలో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది.

మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పరీక్షలు.. హాల్ టికెట్లు విడుదల.. ఇలా డౌన్‌లోడ్ చేసుకోండి

హైదరాబాద్ :తెలంగాణలోని ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీని ప్రభుత్వం వేగవంతం చేసింది. మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) పోస్టులకు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పరీక్షలకు సంబంధించి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ బోర్డు హాల్ టికెట్లను విడుదల చేసింది. లింక్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిసెంబర్ 29న కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించనున్నారు.అభ్యర్థులకు సూచనలు.. 1.అభ్య ర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి.2.హాల్ టికెట్లను ఏ4 సైజ్‌లో ప్రింట్ తీసుకోవాలి. దాని అభ్యర్థి ఫొటోను అతికించి, సంతకం చేయాలి. ఈ రెండు స్పష్టంగా ఉంటేనే చెల్లుబాటు అవుతుంది.3.హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవడంతో ఏదైనా ఇబ్బందులు ఉంటే.. పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య 7416908215 నంబర్‌కు కాల్ చేయొచ్చు.4.పరీక్ష కేంద్రంలోని ప్రవేశించే సమయంలో కచ్చితంగా హాల్ టికెట్లను చూపించాలి.5.హాల్ టికెట్‌పై అభ్యర్థి ఫొటో, సంతకం లేకపోతే.. 3 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, గెజిటెట్ ఆఫీసర్ ధ్రువీకరించిన హామీ పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అందజేయాలి.6.పరీక్షలకు వచ్చే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు.. ప్రభుత్వం గుర్తించి పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ కార్డు, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకురావాలి.7.అభ్యర్థుల నమోదుకు సమయం పడుతుంది కాబట్టి.. నిర్ణీత రిపోర్టింగ్ కంటే ముందే వస్తే మంచిది.8.రిజిస్ట్రేషన్ సమయంలో బయోమెట్రిక్ ఉంటుంది. కాబట్టి అభ్యర్థులు చేతులకు మెహందీ, ఇంక్, టాటూలు లేకుండా చూసుకోవాలి.9.పరీక్ష సమయానికి నిమిషం ఆలస్యం అయినా లోపలికి అనుమతించరు. మధ్యాహ్నం 2.45 గంటల లోపే పరీక్షా కేంద్రంలోనికి వెళ్లాలి.10.అభ్యర్థులు వారికి కేటాయించిన కేంద్రాల్లోనే పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో సెంటర్ మార్పు ఉండదు.

మైనర్లు వాహనాలు నడిపితే పేరెంట్స్ జైలుకే..! పోలీసుల హెచ్చరికలు

హైదరాబాద్ :రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మైనర్ల డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 285 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పటైటుబడ్డారు. ఆ వాహనాలను సీజ్ చేసి, పట్టుబడిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు సిరిసిల్లలో ఎస్పీ అఖిల్ మహాజన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. మొదటి తప్పుగా భావిస్తూ ఈ చాలాన్ల కింద జరిమాన విధిస్తూ వాహనాలు వదిలి పెట్టారు.మరోసారి పట్టుబడితే కేసులు తప్పవు..ఎస్పీతరచు మైనర్ లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని పేరెంట్స్ కు హితవు పలికారు. తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారని తెలిపారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేయడం వలన ఒక వ్యక్తి మరణించాడని ఆ మైనర్ తల్లిదండ్రులపైన కేసు నమోదు

చేయడం జరిగిందన్నారు.మైనర్ డ్రైవింగ్ చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేలా చట్టాలు ఉన్నాయని చెప్పారు. తల్లిదండ్రులు, వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు.రోడ్డు భద్రతపై క్లాసులు...మైనర్ల డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు,
మైనర్ డ్రైవింగ్ తో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్య్ర కమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ కిడ్స్ పేరుతో రోడ్డు ప్రమాదాలు హెల్మెట్ వినియోగం రోడ్డు సేఫ్టీ పై పిల్లలకు తరగతి గదిలో అవగాహన కల్పించడం ద్వారా పిల్లలు ఇంటికి వెళ్లి పెద్దలకు చెప్పే విధంగా చర్యలు తీసుకుం టున్నా మని ప్రకటించారు. పోలీసులు స్పెషల్ డ్రైవ్ తో మైనర్ ల డ్రైవింగ్ ను కట్టడి చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

దయచేసి వినండి.. జనవరి 9 వరకు ఈ రైళ్లు రద్దు అయ్యాయండి!

హైదరాబాద్ :సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని కాజీపేట- కొండపల్లి సెక్షన్ మోటమర్రి రైల్వే స్టేషన్ వద్ద మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నడిచే పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేసింది. ఇంకొన్నింటిని దారి మళ్లించింది. దీంతో ఈ నెల 25 నుంచి జనవరి 9 వరకు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగనుంది.రద్దయిన రైళ్లు ఇవే..డిసెంబరు 25- జనవరి 9 మధ్య.. కాజీపేట- డోర్నకల్ మెమూ (07753), డోర్నకల్- కాజీపేట మెమూ (07754), డోర్నకల్- విజయవాడ మెమూ (07755), విజయవాడ- డోర్నకల్ మెమూ(07756), విజయవాడ- భద్రాచలం రోడ్డు మెమూ (07979), భద్రాచలం రోడ్డు- విజయవాడ మెమూ (07278)

డిసెంబరు 28, 29, జనవరి 02, 05, 07, 08, 09 తేదీల్లో.. 12705 గుంటూరు- సికింద్రాబాద్ ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్, 12706 సికింద్రాబాద్- గుంటూరు ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్, డిసెంబరు 27, జనవరి 01, 04, 07, 08, 09 తేదీల్లో.. 12713 విజయవాడ- సికింద్రాబాద్ శాతవాహన ఎక్స్‌ప్రెస్, 12714 సికింద్రాబాద్- విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు అయ్యాయి.పాక్షికంగా రద్దైన రైళ్లు..డిసెంబరు 27- జనవరి 09 మధ్య... 17201, 17202 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును రద్దు చేశారు. దూర ప్రాంతాల మధ్య నడిచే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను దారి మళ్లించారు. జనవరి 07, 08, 09 తేదీల్లో నంబరు 20834 విశాఖపట్నం వందేభారత్ రైలు, డిసెంబరు 27, 28, జనవరి 01, 04, 06, 07, 08 తేదీల్లో నం.17406 ఆదిలాబాద్- తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలును రీ-షెడ్యూల్ చేశారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలని అధికారులు సూచించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

ఈసారి కూడా బ్యాడ్ న్యూస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి వారు అనర్హులే!

హైదరాబాద్ :తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు అనర్హులనే నిబంధన కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను తెలంగాణ కేబినెట్ తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించింది. గురువారం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు.ఉమ్మడి రాష్ట్రంలో..కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన ఉన్నందున.. ఆ నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు కోరారు. దీనిపై కొందరు మంత్రులు కూడా హామీ ఇచ్చారు.ఆధారాలు లేక..ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ.. చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చింది. కేబినెట్ ఆమోదానికి పంపింది. కానీ..

దీన్ని మంత్రిమండలి ఆమోదించలేదు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటుపై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో.. ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు చర్చ జరుగుతోంది.నిరాశే..గత ఎన్నికల సమయంలో ఈ నిబంధనను తొలగిస్తారని అంతా భావించారు. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు ఎన్నికలకు రెడీ అయ్యారు. కానీ అప్పుడు కూడా నిబంధనను మార్చలేదు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ చర్చ జరిగింది. మంత్రులు కూడా హామీ ఇవ్వడంతో.. నిబంధనను తొలగిస్తారని ఆశించారు. కానీ.. ఇప్పుడు కూడా నిరాశే ఎదురైంది.ఏపీలో..స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ అడ్డంకిగా మారిన నిబంధనపై ఏపీ అసెంబ్లీ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరికంటే ఎక్కువ మంది సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఇకపై అనర్హులుగా ప్రకటించే నిబంధనను.. ఆంధ్రప్రదేశ్ శాసనసభ రద్దు చేసింది. ఈ మేరకు చట్ట సవరణ బిల్లును ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది.దాదాపు 30 ఏళ్ల తర్వాత ఈ నిబంధనను ఏపీలో తొలగించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గిపోవడంతో పాటు వృద్ధుల సంఖ్య పెరగడం, ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోవడం వంటి అంశాలను పరిశీలించి ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో సంతానోత్పత్తి సామర్థ్యం రేటు 2001లో 2.6శాతం ఉంటే 2024నాటికి అది 1.5శాతం మాత్రమే ఉంది.

హైదరాబాద్‌లో ప్రాపర్టీ కొనుగోలు చేస్తున్నారా..? అయితే ఈ 10 విషయాలు అస్సలు మర్చిపోకండి!

హైదరాబాద్ :ప్రస్తుతం హైదరాబాద్‌లో భూములకు మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో భూమి బంగారం కంటే విలువైందిగా మారింది. అంత డబ్బు పెట్టలేని వారు అపార్ట్‌మెంట్లలో డబుల్, త్రిబుల్ బెడ్రూం ఫ్లాట్లను కొనుగోలు చేస్తున్నారు. ఇంకాస్త డబ్బున్న వారు విల్లాలు కొంటున్నారు.అయితే.. భాగ్యనగరంలో భూముల రేట్లతో పాటు.. మోసాలు కూడా పెరుగుతున్నాయి. అందుకే ఏ ప్రాపర్టీ కొనుగోలు చేస్తున్నా.. తప్పకుండా అన్ని విషయాలు తెలుసుకోవాలి. ఆ తర్వాతే కొనుగోలు చేయాలి. హైదరాబాద్‌లో ప్రాపర్టీ కొనాలనుకునే వారి కోసం 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. 1.బడ్జెట్ నిర్ణయించుకోవడం:మీరు ఎంత ఖర్చు చేయగలరో ముందుగా నిర్ణయించుకోవడం చాలా ముఖ్యం. ఇందులో ఇంటి ధరతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, లోన్, ఈఎంఐలు వంటి అన్ని ఖర్చులు చేర్చాలి. మీరు ఈఎంఐని ఎంత చెల్లించగలరో కూడా పరిగణించాలి. 2.ప్రాంతాన్ని ఎంచుకోవడం:మీరు ఎక్కడ నివసించాలనుకుంటున్నారు, మీ పని ప్రదేశానికి ఎంత దూరం ఉండాలి, అక్కడ మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి వంటి అంశాలను పరిగణించి ప్రాంతాన్ని ఎంచుకోవాలి. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాలు ఐటీ కంపెనీలకు దగ్గరగా ఉన్నాయి. కాబట్టి ఇక్కడ ధరలు ఎక్కువగా ఉంటాయి. మిగతా ప్రాంతాల్లో ధరలు తక్కువగా ఉంటాయి. కానీ మౌలిక సదుపాయాలు అంతగా అభివృద్ధి చెందకపోవచ్చు. 3.బిల్డర్‌ను ఎంచుకోవడం:బిల్డర్ గత ప్రాజెక్టులు, వారి పేరు మీద ఉన్న కేసులు, వారు రేరాలో నమోదు చేసుకున్నారా లేదా అనే విషయాలను పరిశీలించాలి. బిల్డర్‌తో ఒప్పందం చేసుకునే ముందు ఒకసారి న్యాయ నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. 4.ప్రాజెక్టు అనుమతులు:ప్రాజెక్టుకు అన్ని అవసరమైన అనుమతులు ఉన్నాయో లేదో చూసుకోవాలి. అపార్ట్‌మెంట్‌లు లేదా విల్లాస్ కొనుగోలు చేసేటప్పుడు ఆక్సుపెషన్ సర్టిఫికేట్ ఉందో లేదో చూడాలి. 5.సేల్ డీడ్:సేల్ డీడ్‌లో అన్ని వివరాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలి. సేల్ డీడ్‌ను న్యాయ నిపుణుల ద్వారా పరిశీలించించుకోవడం మంచిది. 6.స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్:స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను సకాలంలో చెల్లించాలి. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తీసుకోవడం అస్సలు మర్చిపోకూడదు. 7.బ్యాంక్ లోన్:మీరు బ్యాంక్ లోన్ తీసుకుంటే, బ్యాంకు నిబంధనలను జాగ్రత్తగా చదవండి. ఈఎంఐని చెల్లించే సామర్థ్యం మీకు ఉందో లేదో చూసుకోండి. ఆ తర్వాత ఇబ్బందులు పడకుండా ఉంటారు. 8.ఆస్తి పన్ను:ఆస్తి పన్నును సకాలంలో చెల్లించాలి. దీని గురించి క్లుప్తంగా తెలుసుకోవాలి. సందేహం ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలి. 9.ఇతర ఖర్చులు:మరమ్మతులు, ఇన్సూరెన్స్, మెయింటెనెన్స్ ఛార్జీలు వంటి ఇతర ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవాలి. 10.న్యాయ సలహా:రియల్ ఎస్టేట్ కొనుగోలు ఒక సంక్లిష్టమైన ప్రక్రియ. కాబట్టి న్యాయ నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. లేకపోతే తీసుకోవాలి.

కోరుట్లలో ఘరానా మోసం పింఛన్ ఇప్పిస్తానని వృద్ధురాలి బంగారు ఆభరణాలు చోరీ

హైదరాబాద్ :అవ్వా అని పిలిచాడు.. గుర్తు పడుతున్నావా అని అడిగాడు.. పింఛన్ వస్తలేదా అని అప్యాయంగా పలకరించాడు. నాలుగు లక్షలు వచ్చి బ్యాంకులో ఉన్నాయి... ఫోటో దిగితే వస్తాయని మాయ మాటలు చెప్పాడు. ఒంటిపై బంగారం ఉంటే పింఛన్ రాదని చెప్పి ఒట్టి పై ఉన్న బంగారు నగలు తీసి, ఫోటో తీసుకొస్తానని ఆభరణాలతో ఉడాయించాడు. ఈ ఘరానా మోసం జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగింది.బాగున్నావా అవ్వా అంటూ జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు మెడిసిన్ కోసం కోరుట్ల కు వెళ్ళింది. మందులు తీసుకుని ఇంటికి వెళ్ళేందుకు కోరుట్ల నంది విగ్రహం వద్ద గల బస్టాఫ్ కు చేరింది. ఒంటరిగా వచ్చిన వృద్ధురాలను గమనించిన మోసగాడు, ఆ ముసలమ్మ తో మాటలు కలిపాడు. అవ్వా బాగున్నావా అని పలుకరించాడు. నన్ను గుర్తు పడుతున్నావా అని అడిగాడు. ఏమో నాకు కళ్ళు నదరిస్తాలేవు అని చెప్పింది ముసలమ్మ... నేను మీ వార్డు మెంబర్ ను అంటూ పింఛన్

తీసుకున్నావా అని ఆప్యాయంగా మాటలు కలిపాడు. నాలుగు లక్షలు నీ ఖాతాలో జమ అయిందని చెప్పాడు. ఎవరికి చెప్పకు, నీ ఒక్కదానికి ఆ డబ్బులు ఇప్పిస్తా, ఒక ఫోటో ఇస్తే సరిపోతుంది అన్నాడు.ఆప్యాయంగా నిత్యం చూసిన వ్యక్తిలా పలుకరించడంతో తెలిసిన వ్యక్తేనని ముసలమ్మ ఆ యువకుడిని నమ్మింది. బస్టాప్ నుంచి కొద్ది దూరంలోని సంధిలోకి తీసుకెళ్లాడు. పొటో తీయాలి, నీ ఒంటిపై బంగారు నగలు ఉంటే ఫొటోలో అవి కనిపిస్తే పింఛన్ రాదని నమ్మబలికాడు. దీంతో నిజమే కావచ్చని భావించిన వృద్ధురాలు మెడలోని రెండున్నర తులాల బంగారు చైన్, చెవి కమ్మలు తీసి ఇచ్చింది. మరో మహిళా లక్ష్మి అక్కడుంది, ఆమెకు ఈ నగలు ఇచ్చి ఫోటో తీసుకొద్దాం పదా అని చెప్పి నగలతో ఉడాయించాడు. పోలీసులను ఆశ్రయించిన వృద్ధురాలు...యువకుడు చెప్పినట్లు వ్యవహరించిన వృద్ధురాలు మోసపోయి లాబోదిబో అంటు పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు వెంటనే రంగంలో దిగి బస్ స్టాప్ వద్ద సీసీ కెమెరాలను పరిశీలించారు. బస్ స్టాప్ నుంచి బంగారం నగలతో యువకుడు పారిపోయే వరకు సిసి కెమెరాలో స్పష్టంగా యువకుడి తతంగం రికార్డు అయింది. సిసి పుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గుర్తుతెలియ వ్యక్తులు మాయ మాటలు చెప్పితే నమ్మి మోసపోవద్దని పోలీసులు కోరుతున్నారు.

డమ్మీ తుపాకులతో బెదిరించి చోరీ ఆరుగురు కేటుగాళ్లు అరెస్ట్

హైదరాబాద్ :జగిత్యాల జిల్లాలో సంచలనం సృష్టించిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈనెల 14న తెల్లవారుజామున 5 గంటలకు బీర్ పూర్ లో గన్నులతో బెదిరించి ఈశ్వరయ్య పై దాడి చేసి ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామం కావడంతో గన్నులతో బెదిరించి చోరీకి పాల్పడడం పోలీసులకు సవాలుగా మారింది. చోరీ చేసింది దొంగలా.. లేకుంటే మావోయిస్టులా అనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేపట్టగా స్థానికుడితో పాటు మరో ఆరుగురు చోరీకి పాల్పడ్డట్లు తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈజీ మనీ కోసం చోరీకి పాల్పడ్డ ఏడుగురు సభ్యులు గల ముఠాలో ఆరుగురి అరెస్టు చేసి ఎస్పీ అశోక్ కుమార్ సమక్షంలో పట్టుబడ్డ వారిని స్వాధీనం చేసుకున్న సొత్తును మీడియాకు చూపించి వివరాలు వెల్లడించారు.
గుప్త నిధుల వేట...చోరీకి దారితీసిన వైనం..జగిత్యాల, మంచిర్యాల జిల్లాలకు చెందిన మున్నీసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య , బక్కెనపల్లి అరుణ్, యశోద

శ్రీనివాస్, సైదు సహదేవ్, రత్నం మాణిక్యం, ముకునూరి కిరణ్ కుమార్ గ్యాంగ్ గా ఏర్పడ్డారు. కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రంతో గుప్తా నిదుల కోసం వెతుకుతూ ఉండేవారు. ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవడంతో బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామనుకుని ప్లాన్ వేశారు. ఒకరోజు తుమ్మెనాల దగ్గర గల సహదేవ్ హోటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న సేటు కాసం ఈశ్వరయ్య ఇంట్లో బార్యభర్తలు ఇద్దరు మాత్రమే ఉంటారని తెలుసుకున్నారు. వారు ముసలి వాళ్ళని, వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని భావించారు. అనుకున్నదే తడవుగా 13న రాత్రి అందరు కలిసి తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హోటల్లో కలుసుకున్నారు. మంకీ క్యాప్ లు ధరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు బైక్ లపై బీర్పూర్ కి వెళ్ళారు. అర్ధరాత్రి 2.30 గం. లకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర దాక్కొని ఉన్నారు. ఉదయం 5.00 గం.లకు ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అధిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించారు. ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య, అతని భార్యను కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి కట్టేశారు.

వైజాగ్‌లో హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టు.. 11 మంది బాలికలకు విముక్తి

హైదరాబాద్ :ఏపీలో హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టయ్యింది. బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను వైజాగ్‌లో పోలీసులు అరెస్టు చేశారు. కిరండోల్ విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో బాలి కలను అక్రమంగా తరలిస్తున్నారనే సమా చారంతో రైల్వే పోలీసులు ఆకస్మిక దాడి చేశా రు. బాలికలను అక్రమంగా తరలిస్తున్న నిం దితుడు రవి బిసోయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 11 మంది బాలికలను హ్యూమన్ ట్రాఫికింగ్ నుంచి రక్షించారు.రెస్కూ చేసిన బాలికలను ఒడిశాలోని నవరంగ్‌పూర్ ప్రాంతానికి చెందిన బాలికలుగా ప్రాథమికంగా నిర్ధారించారు. వీరిని తమిళనాడుకు తరలిస్తున్నట్లుగా గుర్తించారు. బాలికల పేరిట నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారిని అక్రమంగా తరలిస్తున్నట్లు కూడా తెలిసింది. కాగా, ఇప్పటి వరకు ఈ ముఠా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, నేపాల్‌లోని మారుమూల ప్రాంతాలకు చెందిన 100కి పైగా బాలికలను అక్రమ రవాణా చేసినట్లు తెలుస్తోంది.హ్యూమన్ ట్రాఫికింగ్ నుంచి రెస్కూ చేసిన బాలికలను ఒడిశా పోలీసులకు వైజాగ్ రైల్వే పోలీసులు అప్పగించనున్నారు. అలాగే ఈ కేసును కూడా ఒడిశా పోలీసులకు బదిలీ చేశారు.

మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం.. కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి ఎల్జీ అనుమతి..!

హైదరాబాద్ :ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవి ంద్ కేజ్రీవాల్ భారీ షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబం ధించిన మనీలా ండరి ంగ్ కేసు కేజ్రీని విచారించేందుకు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాఅనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారిచేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జూలై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ అప్పటికే అరెస్టు చేయడం వల్ల ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇక సెప్టెంబర్ 13న సీబీఐ కేసులోనూ కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ దక్కడంతో ఆరునెలల పాటు జైలుజీవితం గడిపిన ఆయన చివరికి సెప్టెంబర్ 14వ తేదీన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులోనే ఈడీ మరోసారి కేజ్రీవాల్‌ను విచారించేందుకు సిద్ధమవుతోంది.

తెలంగాణ శాసనసభ నిరవధిక వాయిదా

హైదరాబాద్ :తెలంగాణ శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది. ఈ నెల 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీకి వాయిదా పడ్డాయి. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమా వేశాలు వరుసగా ఆరు రోజుల పాటు జరి గాయి. మొత్తంగా ఏడు రోజుల్లో 37 గంటల 44 నిమిషాల పాటు సభ నడిచింది.అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ఏడాది పాలనలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై చర్చించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. లగచర్ల రైతులు, ఆటో డ్రైవర్ల సమస్యలు, ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంశాలపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని చర్చించేందుకు అంగీకారం తెలపలేదు. కానీ తమకు అవసరం అనుకున్న విషయాలపై చర్చను జరిపింది. అంతేకాకుండా భూమాత సహా పలు బిల్లులను ఈ సమావేశాల్లోనే సభలో ప్రవేశపెట్టింది.ఇక అసెంబ్లీ సమావేశాల్లో చివరి రోజైన శనివారం నాడు మాత్రం రైతు భరోసా, రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య వాడీవేడీ చర్చ జరిగింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని కేటీఆర్ అసెంబ్లీ సా క్షిగా నిలదీశారు. ఇక చివరలో అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.

కదులుతున్న రైలు ఎక్కుతూ పట్టాల వద్ద పడిన వ్యక్తి.. తర్వాత ఏం జరిగిందంటే?

పాట్నా: కదులుతున్న రైలు ఎక్కేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పిన అతడు ప్లాట్‌ఫారమ్ నుంచి జారి రైలు పట్టాల వద్ద పడ్డాడు. దీంతో రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే రైలు దాటిన త ర్వాత ప్లాట్‌ఫారమ్ గోడ, రైలు పట్టాల మధ్య ఉన్న ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని సమస్తిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. సమస్తిపూర్ రైల్వేస్టేషన్ నుంచి కదులుతున్న సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. అయితే తోపులాటకు పట్టుతప్పిన అతడు జారి ట్రాక్‌పై పడిపోయాడు.కాగా, రైలు కదులుతుండటంతో ఇది చూసిన మిగతా ప్రయాణికులు ఆందోళన చెందారు. వారి అరుపులు, కేకలతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో రైలు పట్టాల వద్ద పడిన ఆ వ్యక్తిని దాటి స్టేషన్ చివర వరకు వెళ్లిన ఆ రైలు ఆగింది.మరోవైపు ప్లాట్‌ఫారమ్ గోడ, రైలు పట్టాల మధ్య ఉన్న ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. దీంతో కొందరు ప్రయాణికులు అతడ్ని ప్లాట్‌ఫారమ్‌పైకి చేర్చారు. అనంతరం ఆ వ్యక్తి ఆ రైలు ఎక్కడంతో అది ముందుకు కదిలింది. ఒకరు రికార్డు చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

కోర్టు బయట వ్యక్తిని నరికి చంపిన గ్యాంగ్

తిరువనంతపురం: ఒక వ్యక్తిపై గ్యాంగ్ దాడి చేసింది. ఆ గ్యాంగ్ సభ్యులు కొడవళ్లతో ఆ వ్యక్తి వెంటపడ్డారు. కోర్టు బయట నరికి చంపారు. గ్యాంగ్‌కు చెందిన ఒక వ్యక్తిని పోలీసులు, లాయర్లు పట్టుకున్నారు. కారును వెంబడించిన పోలీసులు పారిపో తున్న ఆ గ్యాంగ్‌కు చెందిన మిగతా వ్యక్తు లను కూడా అరెస్ట్ చేశారు. తమిళ నాడులోని తిరునెల్వేలి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహిళ హత్య కేసులో నిందితుడైన 25 ఏళ్ల మాయండి శుక్రవారం కేసు విచారణ కోసం కోర్టు వద్దకు చేరుకున్నాడు. కోర్టు కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న రెస్టారెంట్ వద్ద అతడు ఉండగా ఒక గ్యాంగ్ దాడి చేసింది. దీంతో తప్పించుకునేందుకు మాయండి కోర్టు వైపు పరుగెత్తాడు. వెంబడించిన ఆ గ్యాంగ్ సభ్యులు కోర్టు బయట కోడవళ్లతో నరికి అతడ్ని హత్య చేశారు.కాగా, ఈ సంఘటన చూసి కోర్టు కాంప్లెక్స్ వద్ద ఉన్న వారు షాక్ అయ్యారు. అప్రమత్తమైన పోలీసులు, లాయర్లు ఆ గ్యాంగ్‌కు చెందిన ఒక వ్యక్తిని పట్టుకున్నారు. మిగతా గ్యాంగ్ సభ్యులు కారులో పారిపోతుండగా పోలీసులు వెంబడించి అడ్డుకున్నారు. మరో నలుగురిని అరెస్ట్ చేశారు.మరోవైపు 2023 ఆగస్ట్‌లో ఎస్సీ పంచాయతీ వార్డు సభ్యురాలు ఎన్ రాజమణి హత్యకేసులో మాయండి ఒక నిందితుడని పోలీస్ అధికారి తెలిపారు. దీంతో ఆమె హత్యకు ప్రతీకారంగా ఆ గ్యాంగ్ అతడ్ని హత్య చేసిందని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

ఇక గంటలోపే తిరుమల శ్రీవారి దర్శనం..
టీటీడీ సరికొత్త ప్లాన్ రెడీ!

హైదరాబాద్ :కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం ఇప్పుడు చాలా ఈజీగా మారనుంది. క్యూలైన్‌లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పని లేకుండా కేవలం గంటలోపే దర్శనం చేసుకుని బయటకు వచ్చేయొచ్చు. శ్రీవారి దర్శనాన్ని మరింత సౌలభ్యం చేసేందుకు బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనాలు పూర్తి చేసేలా కార్యచరణను టీటీడీ అధికా రులు రూపొందించారు.అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని శ్రీవారి దర్శనానికి గురువారం నుంచే ప్రయోగాత్మకంగా అమలు చేయడం ప్రారంభించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. వారం రోజుల పాటు

ఈ టెక్నాలజీని ప్రయోగాత్మంగా పరిశీలి స్తున్నా మని చెప్పారు. ఈ ప్రక్రియ విజయ వంతమైతే ఈ నెల 24వ తేదీన జరగబోయే పాలక మండలిలో దీనికి ఆమోదం తెలపనున్నట్లు పేర్కొన్నారు.ఏఐ టెక్నాలజీతో దర్శనం ఎలా అంటే..గంటలోపే దర్శనం చేయించడానికి మొదటగా భక్తుల ఆధార్ కార్డు నంబర్, ఫేస్ రికగ్నేషన్ రసీదు ఇస్తారు. అందులో వారికి శ్రీవారి దర్శన సమయాన్ని సూచిస్తూ ఒక టోకెన్ అందిస్తారు. ఈ టోకెన్ తీసుకున్న సందర్శకులు వారికి సూచించిన సమయానికి నేరుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకోగానే ఫేస్ రికగ్నిషన్ ఎంట్రన్స్‌లో స్కానింగ్ అనంతరం క్యూ లైన్‌లోకి పంపుతారు. గంట సమయంలోపే స్వామివారి దర్శనం పూర్తవుతుంది.
ఈ టోకెన్ల జారీకి దాదాపు 45 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సిబ్బందితో పని లేకుండా ఏఐ టెక్నాలజీని తిరుమల కొండపై అమలు చేయనున్నారు. ఈ విధానం అమలుకు ఏఐ సాఫ్ట్‌వేర్‌ను అందించేందుకు నాలుగు విదేశీ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. వాటి ద్వారా ఏర్పాట్లు చేశారు. ఈ విధానం సక్సెస్ అయితే భక్తులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. అయితే క్యూలైన్లను మెయింటైన్ చేయడమే కాకుండా, వీఐపీలను ఎంతగా నియంత్రిస్తే అంతగా భక్తులకు సరైన సేవలు అందే అవకాశం ఉందని బీఆర్ నాయుడు ట్విట్టర్(ఎక్స్) వేదికగా అభిప్రాయపడ్డారు.

మార్చి నెల శ్రీవాణి, ఎస్ఈడీ కోటా విడుదల తేదీల్లో మార్పు

తిరుమల : వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో జనవరి 10 నుంచి 19 వరకు పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి టికెట్లను డిసెంబరు 23న తేదీ ఉదయం 11 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేయనున్నట్లు టీటీడీ అధికా రులు తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను డిసెంబరు 24న విడుదల చేయనున్నట్లు వివరించారు.ఈ నేపథ్యంలో మార్చి నెల శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటా విడుదల తేదీలను మార్చినట్లు వెల్లడించారు. ఈనెల 25న ఉదయం 11 గంటలకు మార్చి నెల శ్రీవాణి టికెట్ల కోటాను, 26న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనున్నారు. అదే రోజు సాయంత్రం 3 గంటలకు తిరుమలలోని వసతి గదుల కోటాను విడుదల చేస్తామని వివరించారు. మార్పును గమనించి టీటీడీ వెబ్ సైట్ మాత్రమే టికెట్లను బుక్ చేసుకోవాలని భక్తులకు సూచించారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 65,299 మంది భక్తులు దర్శించుకోగా 20,297 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.75 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ప్రస్తుతం భక్తులు కంపార్టుమెంట్ల ద్వారా కాకుండా నేరుగా దర్శనానికి క్యూలైన్లో నిలబడ్డారని వివరించారు.

కారుపై పడిన కంటెయినర్ ట్రక్కు.. ఆరుగురు దుర్మరణం

హైదరాబాద్ :కంటెయినర్ ట్రక్కు కారుపై జారిపడి ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని నీలమంగళ పట్టణ సమీపంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. మరణించిన ఆరుగు రిలో ఇద్దరు చిన్నారులున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నీలమంగళ పట్టణానికి చెందిన ఓ కుటు ంబం గత అక్టోబర్‌లో కొత్త కారును కొనుగోలు చేసింది. శనివారం ఉదయం కారులో జాలీగా తిరిగొద్దామని కుటుంబంలోని నలుగురు బయలుదేరారు.వారి కారు జాతీయ రహదారి నాలుగుపై వెళ్తుండగా.. బెంగళూరు నుంచి తుమకూరు వెళ్తున్న కంటెయినర్ ట్రక్కు వారికి సమాంతరంగా వచ్చింది. అదే సమయంలో కంటెయినర్ ట్రక్కు ముందు వెళ్తున్న కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన పాల ట్రక్కును ఢీకొట్టింది. ఆ వెంటనే అదుపుతప్పి పక్కనే వెళ్తున్న కారు, బైకుపైకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు, బైకుపై వెళ్తున్న

ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని, ప్రస్తుతం మృతదేహాలు నీలమంగళ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నాయని బెంగళూరు రూరల్ ఎస్పీ సీకే బాబా తెలిపారు. నడిరోడ్డుపై ఘోర ప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయిందని ఆయన చెప్పారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసిన పనిలో ఉన్నారని అన్నారు.

ఇకపై టికెట్ల పెంపు.. బెనిఫిట్ షోలు బంద్.. అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి ప్రకటన

హైదరాబాద్ :ఇకపై సినిమా విడుదలకు ముందు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. టికెట్ల రేటు పెంపునకు కూడా అనుమతి ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. శనివారం నాడు మంత్రి శాసన సభలో మాట్లాడుతూ.. ఇక మీదట హీరోలు కూడా థియేటర్లకు వెళ్లవద్దని సూచించారు.పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కోమటిరెడ్డి

వెంకటరెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందిం చనున్నట్లు తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి ఈ డబ్బులు అందజేస్తామని పేర్కొన్నారు. తొక్కిసలాలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్ వైద్య ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రేవతి కుటుంబానికి పరిహారం ఇస్తానని చెప్పి అల్లు అర్జున్ హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు.బిగ్ బ్రేకింగ్ న్యూస్‌మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి కూడా సినిమాలకు ప్రత్యేక మినహాయింపులు ఉండవని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అల్లు అర్జున్ అంశంపై స్పందించిన రేవంత్ రెడ్డి.. ” సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి.. ప్రభుత్వం నుంచి రాయితీలు పొందండి.. ప్రోత్సాహకాలు అందుకోండి.. షూటింగ్‌లకు ప్రత్యేక అనుమతులు తీసుకోండి.. కానీ ప్రజల ప్రాణాలు పోతుం టే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. ప్రజల ప్రాణాలు పోయేఅని స్పష్టం చేశారు.

యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!బీ ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులుబీ జీఎస్టీ కౌన్సిల్ భేటీ హైలైట్స్ ఇవే..

హైదరాబాద్ : రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు.55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం విశేషాలు55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. ఆ వివరాలు..పాప్ కార్న్ టాక్సేషన్: ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు.ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్: తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును ముునుపటి 18% నుండి 5% కు తగ్గించారు.ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ 18% నుండి 12 శాతానికి తగ్గించారు.యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలు: చిన్న

పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతోసహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది.మంత్రులు, సీఎంలు హాజరుకేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరితో పాటు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు ధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రుల బృందం మధ్య చర్చల తరువాత మరింత సమీక్ష అవసరమని పేర్కొంటూ బీమా సంబంధిత జిఎస్టి మార్పులకు సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు వివిధ మీడియా నివేదికలు తెలిపాయి. దీనిపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని కొందరు సభ్యులు చెప్పారు. మేము జనవరిలో మళ్లీ సమావేశమవుతాము” అని బీమాపై జిఓఎంకు నేతృత్వం వహిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చెప్పారు. మంత్రుల బృందం అధ్యయనంశనివారం జరిగిన 55వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో మరిన్ని సాంకేతిక చర్చలు అవసరమని కౌన్సిల్ సభ్యులు అంగీకరించారు. దీనిపై అదనపు చర్చల నియమించింది.

లైఫ్ టైం ఫ్రీ క్రెడిట్ కార్డులను ఆఫర్ చేస్తున్న హెచ్డీఎఫ్సీ బ్యాంక్బీ జనవరి 16 వరకే అవకాశం

హైదరాబాద్ :హెచ్డీఎఫ్సీ బ్యాంక్ తన మిలీనియా, డైనర్స్ క్లబ్ ప్రివిలేజ్, బిజ్ గ్రో, పిక్సెల్ ప్లే, పిక్సెల్ గో క్రెడిట్ కార్డులను లైఫ్ టైం ఫ్రీ ఆఫర్ తో అందిస్తోంది. ఈ ఆఫర్ ను పొందాలనుకున్న కస్టమర్లు జనవరి 16, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి. అలాగే, మొదటి ఏడాది 'రీగాలియా గోల్డ్'ను ఉచితంగా అందించే ఆఫర్ కూడా ఉంది. "16 జనవరి 2025 లోపు దరఖాస్తు చేసుకున్నవారికి జీవితకాల ఉచిత ఆఫర్ చెల్లుబాటు అవుతుంది" అని బ్యాంక్ తెలిపింది.రుసుములేవీ ఉండవ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఈ సంవత్సరం పండుగ సీజన్ లో ఎటువంటి వార్షిక రుసుము లేదా ఇతర ఛార్జీలు లేకుండా తన ప్రజాదరణ పొందిన క్రెడిట్ కార్డులను అందించనుంది. స్విగ్గీ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు, టాటా న్యూ ప్లస్ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు, టాటా న్యూ ఇన్ఫినిటీ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై డిసెంబర్ 31 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది.షరతులు వర్తిస్తాయి..నెలకు రూ.35000 వేతనం ఉన్నవారికి లేదా సంవత్సరానికి రూ .6 లక్షల ఐటీఆర్ (ఆదాయపు పన్ను రిటర్న్) దాఖలు చేస్తున్న స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులకు మిలీనియా కార్డుకు వార్షిక / జాయినింగ్ ఫీజు రూ .1000 ఉంటుంది. ఒకవేళ కస్టమర్ సంవత్సరానికి రూ .1 లక్ష ఖర్చు చేస్తే ఇది మాఫీ అవుతుంది. డైనర్స్ క్లబ్ ప్రివిలేజ్ యొక్క జాయినింగ్ ఫీజు కూడా మిలీనియా మాదిరిగానే ఉంటుంది, అయితే కస్టమర్ సంవత్సరానికి రూ.3 లక్షలు ఖర్చు చేస్తే మాత్రమే ఇది మాఫీ అవుతుంది. నెలకు రూ.35,000 ఆదాయం ఉన్న వేతన జీవులకు డైనర్స్ క్లబ్ ప్రివిలేజ్, స్వయం ఉపాధి పొందుతున్న వారికి ఏడాదికి రూ.6 లక్షల ఐటీఆర్ తప్పనిసరి.బిజ్ గ్రో క్రెడిట్ కార్డుబిజ్ గ్రో క్రెడిట్ కార్డుకు కూడా

వార్షిక రుసుము రూ. 500 ఉంటుంది. అయితే, సంవత్సరానికి రూ. 1 లక్ష ఖర్చు చేస్తే ఈ రుసుము మాఫీ అవుతుంది. స్వయం ఉపాధి పొందుతున్న వారికి రూ.6 లక్షల ఐటీఆర్ ఉన్నవారికి ఈ కార్డును అందిస్తారు. కస్టమర్లు ఐటీఆర్, జీఎస్టీ రిటర్న్స్, బ్యాంక్ స్టేట్మెంట్లు, మర్చంట్ పేమెంట్ రిపోర్టులను ఉపయోగించి కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. పిక్సెల్ ప్లే కొరకు కూడా వార్షిక రుసుము రూ. 500 ఉంటుంది. వార్షికంగా రూ.1 లక్ష ఖర్చు చేస్తే ఆ రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు. నెలకు రూ.25,000 వేతనం ఉన్నవారికి, రూ.6 లక్షల ఐటీఆర్ ఉన్నవారికి ఈ కార్డు ఇస్తారు. పిక్సెల్ గోకు వార్షిక రుసుము రూ .250. కస్టమర్ సంవత్సరానికి రూ. 50000 ఖర్చు చేస్తే ఆ రుసుము మాఫీ అవుతుంది. ఈ కార్డులతో లభించే ప్రయోజనాలు, రివార్డులు ఇక్కడ ఉన్నాయి.మిలీనియా క్రెడిట్ కార్డ్5% క్యాష్ బ్యాక్ 1% క్యాష్ బ్యాక్ ఇతర ఖర్చులపై (ఫ్యుయెల్ పై చేసే ఖర్చు మినహాయించి)3 నెలల్లో రూ. 1 లక్ష ఖర్చు చేస్తే రూ. 1000 గిఫ్ట్ వోచర్లుడైనర్స్ క్లబ్ ప్రివిలేజ్బుక్ మై షో ద్వారా కొనుగోలు చేసే సినిమా టికెట్లపై బై వన్ గెట్ వన్ టికెట్ ఆఫర్స్విగ్గీ, జొమాటోలపై 5 రివార్డు పాయింట్లుకా ంప్లిమెంటరీ వార్షిక సభ్యత్వాలురూ.1500 విలువైన మారియట్, డెకాథ్లాన్ మరియు రూ.1.5 లక్షల త్రైమాసిక ఖర్చులపై మరిన్ని వోచర్లుఎయిట్ కాంప్లిమెంటరీ ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ ప్రపంచవ్యాప్తంగాఖర్చు చేసిన ప్రతి రూ. 150కి నాలుగు రివార్డు పాయింట్లు.బిజ్ గ్రో10 ఎక్స్ క్యాష్ పాయింట్లు. ఒక క్యాలెండర్ సంవత్సరంలో 8000 క్యాష్ పాయింట్ల వరకు సంపాదించండి.మీల్ స్టోన్ బెనిఫిట్'గా రూ.1 లక్ష త్రైమాసిక ఖర్చులపై 2000 బోనస్ క్యాష్ పాయింట్ లను పొందండి.
1% ఫ్యూయల్ సర్ ఛార్జ్ మాఫీ.ఖర్చు చేసిన ప్రతి ? 150కి రెండు క్యాష్ పాయింట్లుపిక్సెల్ ప్లే5% క్యాష్ బ్యాక్. డైనింగ్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ కేటగిరీ – బుక్ మై షో మరియు జొమాటోట్రావెల్ కేటగిరీ – మేక్ మై ట్రిప్ మరియు ఉబెర్, గ్రోసరీ కేటగిరీ – బ్లింకిట్ మరియు రిలయన్స్ స్మార్ట్ బజార్, ఎలక్ట్రానిక్స్ కేటగిరీ – క్రోమా మరియు రిలయన్స్ డిజిటల్, ఫ్యాషన్ కేటగిరీ – నైకా మరియు మింత్రా3% క్యాష్ బ్యాక్1% అపరిమిత క్యాష్ బ్యాక్1% క్యాష్ బ్యాక్ (పిక్సెల్ రూపే క్రెడిట్ కార్డు మాత్రమే వర్తిస్తుంది)కస్టమైజ్డ్ కార్డ్ డిజైన్, బిల్లింగ్ సైకిల్పిక్సెల్ గో1% అపరిమిత క్యాష్ బ్యాక్
1% క్యాష్ బ్యాక్ (పిక్సెల్ రూపే క్రెడిట్ కార్డులకు మాత్రమే వర్తిస్తుంది)షాప్ చేయండి. సౌకర్యవంతమైన తక్కువ ఖర్చు ఈఎమ్ఐలతో చెల్లించండిఎక్స్ క్లూజివ్ డైనింగ్ ఆఫర్లు, స్విగ్గీ డైన్అవుట్ ద్వారా భాగస్వామ్య రెస్టారెంట్లపై 25% వరకు డిస్కౌంట్పేజాప్ ద్వారా పిక్సెల్ క్రెడిట్ కార్డ్ కోసం అప్లై చేయవచ్చు.సూచన: ఈ కథనం సమాచారం కోసం మాత్రమే. పూర్తి వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించవలెను. లేదా, అధీకృత వెబ్ సైట్ ను పరిశీలించాలని మనవి.

డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం లేదా.. అయితే ఈ ప్రయోజనాలను కోల్పోయినట్లే..

హైదరాబాద్ : సీజన్లవారిగా మనకు పలు రకాల పండ్లు లభిస్తుంటాయి. సీజన్లలో లభించే పండ్లను తింటే మనం ఆరోగ్యంగా ఉంటాం. చలికాలం సీజన్‌లోనూ మనకు పలు రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో డ్రాగన్ ఫ్రూట్ కూడా ఒకటి. ఈ పండ్లు మనకు బయట మార్కెట్‌లో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. ఇవి చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. లోపల తెలుపు లేదా పింక్ రంగులో ఉండే డ్రాగన్ ఫ్రూట్ పండ్లు మనకు లభిస్తున్నాయి. అయితే వీటిల్లో తెలుపు రంగు డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఎక్కువగా అందుబాటులో ఉంటాయి. అయితే వీటిని పోషకాలకు గనిగా చెప్పవచ్చు. డ్రాగన్ ఫ్రూట్ చప్పగా ఉంటుంది. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.
బరువు తగ్గేందుకు..డ్రాగన్ ఫ్రూట్‌ను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు సుమారుగా 60 క్యాలరీలు లభిస్తాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఫ్రూట్ చక్కని ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువ తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. అలాగే ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు మెగ్నిషియం, ఐరన్, ఫైబర్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ జ్వరం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థ పనితీరుకు..డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. దీంతోపాటు మలబద్ధకం తగ్గుతుంది. కనుక దీన్ని ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగం చేసుకోవాలి. ఈ ఫ్రూట్‌ను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలిగా అనిపించదు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ

ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫీనోలిక్ యాసిడ్లు, బీటా సయనిన్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే తీవ్రమైన వ్యాధులు వచ్చే రిస్క్ తగ్గుతుంది.వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి..డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సాగేగుణాన్ని పొందుతుంది. ఫలితంగా వయస్సు మీద పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. అలాగే ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. పర్యావరణ కాలుష్యం వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. అలాగే ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అయిన బీటా సయనిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల తరచూ
ఈ పండ్లను తింటే రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే రోజంతా శక్తివంతంగా, ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తరచూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india | News9India_ | news9telugudaily

భారత దేశ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకం

వందేళ్ల సిపిఐ పండుగకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

ప్రతి నియోజకవర్గంలో భారీ భహిరంగ సభకు ప్రణాళిక

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21:లక్ష్మీదేవిపల్లి/ కొత్తగూడెం స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసుకున్న కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతరం భారత దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దారా ఫంక్షన్ హాల్ నందు శనివారం జరిగిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర అని, భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, అదే క్రమంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు. శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన ఉత్సావాలి జరిపేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 26న జిల్లా వ్యాపితంగా జెండావిష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్దఎత్తుల ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో భారీ భహిరంగ సభలు నిర్వహించబోతున్నామని, జిల్లా స్థాయి బహిరంగ సభ జనవరిలో ఐదు లక్షల మందితి నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈనెల 30న నల్గొండలో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగింపు సభ 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్ రావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, కందుల భాస్కర్, రత్నకుమారి, ఫహీమ్, పొలమూరి శ్రీను, మాతంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21:కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల నందు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థి విద్యార్థులతో కలిసి సహాపక్తి భోజనము చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న దేవి ప్రసన్న విద్యార్థులతో మాట్లాడుతూ తరగతి గదిలో ఎలా ఉంది అడిగి తెలుసుకోవడంతో పాటు శారీరక శుభ్రత కూడా అవసరమని వాళ్ళకి తెలియజెప్పడం జరిగింది ఆరోగ్యకరమైనటువంటి పోషక ఆహారాన్ని రాష్ట్ర ప్రభుత్వము ప్రజా ప్రభుత్వము అందిస్తున్నందుకు మీ మా అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు పాఠశాల గురించి అక్కడ ఉన్నటువంటి అధ్యాపకుని అడిగి తెలుసుకున్నారు, మధ్యాహ్నం భోజన వర్కర్స్ తో కూడా మాట్లాడడం జరిగింది

ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పట్టణ మరియు మండలాల అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సావిత్రి, రాజేశ్వరి,సులోచన, మహిళా కాంగ్రెస్ నాయకురాలు హైమావతి, విద్య, విజయలక్ష్మి, సుప్రియ, పూజ ఆదిలక్ష్మి,భాగ్య, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

టీచర్ల కోసం కేజీబీవీ విద్యార్థినీల నిరసన
ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21:స్థానిక చండ్రుగొండ మండలం కేజీబీవీలో టీచర్లు లేరని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ కేజీబీవీ లో టీచర్లు ధర్నాకు వెళ్లడం వలన చదువుకునే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్ లేకుండా పోతున్నారన్నారు. గత 12 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగడం లేదన్నారు.10వ తరగతి చదివే విద్యార్థులకు క్లాసులు జరగక, సిలబస్ కంప్లీట్ అవ్వక పరీక్షలు దగ్గరకు వస్తున్నాకొద్దీ విద్యార్థులకు టీచర్స్ లేక క్లాసులు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ కనీసం స్పందించడం లేదన్నారు. కావున ప్రభుత్వం స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థుల క్లాసులు జరిగే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్, కేజీబీవీ విద్యార్థినులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సమావేశానికి బయలుదేరిన ఏడిఎంఎస్ జగిత్యాల జిల్లా ప్రతినిధులు

కోరుట్ల , డిసెంబర్21:కాలుష్య రహిత సమాజానికి ప్రభుత్వాలు తోడ్పాటును అందిస్తున్న తరుణంలో ఏడి ఎంఎస్ అని ఎలక్ట్రిక్ బైక్ విప్లవాత్మకంగా. చక్కని ఆకృతి రైతులు, వ్యాపారస్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేలా 18 రకాల మోడల్స్ లో ఒక్కో మోడల్ కు మూడు కలర్ ల తో త్రీ వీలర్, ఆటోలు, కార్లు నాణ్యమైన లిథియం అయాన్ బ్యాటరీ, ఫ్లైట్ లకు వినియోగించే ఫైబర్ పరికరాలతో తయారు చేయబడిన ఎడిఎంఎస్ వాహనాల కొనుగోలు రోజురోజుకు పెరుగుతుండటంతో ఏడిఎంఎస్ 4 కమిటీ సభ్యులు రచ్చ శ్రీనివాస్ నేతృత్వంలో సంస్థ ప్రతినిధులు బయలుదేరారు. హైదరాబాదులో 3000 మందితో మహా సమావేశాన్ని ఎడిఎంఎస్ ప్రతినిధులు అశోక్, దిలావర్, మహేష్, షాహిన్ ల నేతృత్వంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఎడిఎంఎస్ ప్రతినిధులు హాజరవుతున్నట్లు పన్యాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజల నుండి కోటీశ్వరుల వరకు అందరూ సంస్థలో భాగస్వామి అవుతున్నారని ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి ప్రస్తుత తరుణంలో ఎడిఏమ్ ఎస్ ఎలక్ట్రిక్ బైక్ ల విక్ర యాలు చేయడంలో ఎంతో ఆనందంతోపాటు ఆర్థిక ఇబ్బందులు తొలిగేందుకు అన్ని విధా లుగా సహాయ సహకారాలు అందుతున్నట్లు ఏడియం ఎస్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి వి, శ్రీనివాస్, పన్యాల శ్రీనివాస్,కొండ్ర జగన్, నాచుపల్లి రెడ్డి, నర్సింలు, రతా న్నకర్, సోఫీ, సత్యనారాయణ, మల్లేశం, రఘు, లింగారెడ్డి, గంగాధర్ తదితరులు తరలి వెళ్లారు.

నీటి సంఘాల ఎన్నికలు చెంపపెట్టు

అమరావతి,డిసెంబర్21: ఆరేళ్ల తర్వాత నిర్వహించిన సాగు నీటి సంఘాల ఎన్నికల్లో అన్నదాతలకు అఖండ విజయం చేకూరిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్, అయన పార్టీకి ఈ ఎన్నికలు ఒక చెంపపెట్టు లాంటివని వ్యాఖ్యానించారు.కూటమిలోని అన్ని పార్టీల ఐఖ్యతకు అన్నదాతలు ఏకపక్షంగా మద్దతు పలికారన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

కొత్వాల నాయకత్వంలో పాల్వంచలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21:పాల్వంచ భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను యావత్ భారతదేశం ప్రజలు ఖండిస్తున్నారని, అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారుఅమిత్ షా

భారతరత్న అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన అమిత్ షా, అంబేద్కర్ పై వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అని అన్నారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని, ఆయన యావత్ భారత దేశ ప్రజలకు ఆరాధ్యుడు అని కొత్వాలఅన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రం పరిగణించి, అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని కొత్వాలడిమాండ్ చేశారు. తక్షణమే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కొత్వాల వెల్లడించారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, మహీపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర రావు, బద్ది కిషోర్, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కనగాల నారాయణరావు, బాలినేని నాగేశ్వ ర రావు, వై వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాంరెడ్డి, కాపర్తి వెంక టా చారి, చింతా నాగరాజు, కాపా శ్రీను, వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము, ఎస్.కె చాంద్ పాషా, దారా చిరంజీవి, పైడి పల్లి మహేష్, బాశబోయిన అశోక్, ఉండేటి శాంతివర్ధన్, కటు కూరి శేఖర్, భూక్యా గిరి ప్రసాద్, కొత్తపల్లి రవి, వీరమల్ల గణేష్, బండి నాగరాజు, ఎస్.కె సత్తార్, కొండలరావు, నగేష్, రాము, నల్లమల్ల సత్యం, ఏలూరి రామారావు తదితరులు పాల్గొన్నారు

ఎటపాక మండలం పురుషోత్తపట్నం లో ఘనంగా
వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21:ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా, ఎటపాక మండలంలోని వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ వారు, అన్ని పంచాయతీల నుంచి, పురుషోత్తపట్నం లో వైఎస్ఆర్ విగ్రహం వద్ద, ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, అనంతరం భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానుల మధ్య, కేరింతలతో ఎంతో ఉత్సాహంగా, భారీ కేకును కట్ చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి భద్రాచలం నందు గల నన్నపనేని మోహన్ జడ్పీ హైస్కూల్లో పేద పిల్లలకి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, జామెంట్రీ బాక్సులు, పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎటపాక ఎంపీపీ కాకా కామేశ్వరి, స్థానిక సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, స్థానిక ఎంపీటీసీ, గొంగడి వెంకటరామిరెడ్డి, రాయనపేట ఎంపీటీసీ, సోయం వెంకటరమణ, నెల్లిపాక ఎంపీటీసీ, బూరం అంజలి, పార్టీ జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, ఉప సర్పంచ్, తోట శశి కుమార్, మాజీ సొసైటీ చైర్మన్, ఆకుల వెంకటరమణ,మర్మం శంకర్, అన్నెం జయచంద్రారెడ్డి, భోగాల వీరారెడ్డి, కుందూరు రామిరెడ్డి, సా రెడ్డి పెద్ద శ్రీనివాస్ రెడ్డి, బా రెడ్డి లక్ష్మారెడ్డి, ప్రగల్ల రమేష్, కమ్మిల రామ్మోహన్రావు, మద్దెల రాముడు, నూతలపాటి బాలస్వామి, ఆకుల కామేష్, దామెర్ల దుర్గయ్య, రాజారావు, ముత్తి బోయిన రాము, కాకాని సురేష్, ముక్కా శేను, యేసుపాక వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, కోడూరి నవీన్ కుమార్ కొప్పుల వెంకటేశ్వరరావు కన్నాయిగూడెం మణి, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, నూతనపాటి రామారావు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి పండు, బాసిరెడ్డి సుబ్బమ్మ, అన్నెం నాగమణి, అన్నెం మంగమ్మ, అన్నెం లక్ష్మి, కర్ణ లక్ష్మి, సోము సీతమ్మ, గొంగడి సీతమ్మ. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర

ఈనెల 17న భాగ్యనగరంలో మొదలైన పాదయాత్ర 30వ తారీకు అయోధ్య

కోరుట్ల పట్టణంలో జరిగిన పాదయాత్రలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల , డిసెంబర్21:రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర ఈనెల 17వ తేదీన భాగ్యనగరంలో ప్రారంభమైంది ఈనెల 30వ తారీకు వరకు అయోధ్య చేరుకుంటుంది ఇట్టి కార్యక్రమాన్ని లోక కళ్యాణార్థం చేపడుతున్నట్లు తెలిపారు ఇందులో భాగంగా శనివారం కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి విచ్చేసిన

సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పాదయాత్రలో పాల్గొని స్వామి వారి పాదుకలను మోస్తూ రామనామ జపం చేస్తూ పాదుకల పల్లకి యాత్ర ను ముందుకు కొనసాగించారు ఇట్టి పాదయాత్రకు విచ్చేసిన భక్తులకు జువ్వాడి నర్సింగరావు బిక్ష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రామరాజ్య స్థాపన కోసం చేపట్టిన రామ స్వర్ణపాదుకల పల్లకి యాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు రాముడు ఒక్కరికే దేవుడు కాదని భారత దేశంలోని ప్రతి ఒక్కరికి ఆయన దేవుడని ఆయనను స్మరిస్తూ రామరాజ్య స్థాపన కోసం చేస్తున్న ఈ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగి ఇలాంటి ఆటంకాలు జరగకుండా ముందుకు సాగాలని ఆ శ్రీరాముని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి కర్ణాకర్ రావు నేరెళ్ల దేవేందర్ ముత్యాల గంగాధర్ కస్తూరి రమేష్ కట్కమ్ దివాకర్ నేతి శ్రీనివాస్ తునికి సాయి లింగారెడ్డి జంగ స్వామీ యూట్యూబ్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జూనియర్ కబడ్డీ బాలుర జట్టు ఎంపిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21:కొత్తగూడెం తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగబోయే 50 వ అంతర రాష్ట్ర జూనియర్ బాలుర కబడ్డీ టోర్నమెంట్ కి 15 మందితొ కూడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలుర జట్టును ఎంపిక చేశారు. ఈ సెలక్షన్ కి జిల్లా నలుమూలల నుండి 100 పైగా క్రీడాకారులు హాజరు అవ్వగా వారిలో అత్యుత్తమ్మ ప్రతిభ కనబరిచిన 15 మంది క్రీడాకారులును ఎంపిక చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్ వారికి స్పోర్ట్స్ మెటీరియల్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతు క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని, రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, ఐఎన్టియూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ప్రధాన కార్యదర్శి కె స్వాతిముత్యం, కోశాధికారి కూరాకుల నరేష్, సహాయ కార్యదర్శి ఈ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

యూసఫ్ నగర్ మహా పడిపూజ లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల , డిసెంబర్21:కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలోని శివాలయంలో ఈరోజు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు అంతకుముందు సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి స్వగృహంలో జరిగిన పడిపూజలో కృష్ణారావు పాల్గొన్నారు యూసుఫ్ నగర్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు వెంకటరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విజ్ఞాన్ నెక్స్ జెన్ లో ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

హుజూరాబాద్, డిసెంబర్ 21:హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో శనివారం రోజున భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో పాఠశాల విద్యార్థులు తయారుచేసిన చార్ట్ లు, మోడల్స్ అందర్నీ ఆశ్చర్య పరిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రవేత్తలు గణితంలో అనేక పరిశోధనలు చేశారని, నిత్యజీవితంలో మనకు గణితం ఎంతో ఉపయోగపడుతుందని, గణితం అన్ని సబ్జెక్టులకు మూలాధారమని, చాలామంది పిల్లలు గణితం అంటే చాలా హార్డ్ సబ్జెక్ట్ అంటారు కానీ, గణితమును ఇష్టంతో ప్రాక్టీస్ చేస్తే లెక్కలు చాలా సులభమని, కష్టంతో కాకుండా ఇష్టపడి చేయాలని తెలిపారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ చాలామంది పిల్లలు పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఎంపీసీ గ్రూప్ లో జాయిన్ అవుతున్నారని, గణితం ఎంచుకుంటే తమ భవిష్యత్తు బాగుంటుందని, జాబ్ సంపాదించి జీవితంలో స్థిరపడటానికి మనకు ఒక దగ్గరి మార్గం అని తెలిపారు. తదనంతరం విద్యార్థులకు గణితం పైన క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. తదనంతరం పాఠశాల గణిత ఉపాధ్యాయులైన రమేష్, శ్రీనివాస్, ఉమాదేవి లను శాలువలతో ఘనంగా సత్కరించారు.

గిరిజన ప్రాంతాలు షూటింగ్‌కు అనుకూలం: పవన్ కళ్యాణ్

పార్వతీపురం,డిసెంబర్21: గిరిజన ప్రాంతాల్లో సినిమా షూటింగ్‌లకు అందమైన ప్రదేశాలు ఉన్నాయని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇక్కడ షూటింగ్‌ల వల్ల ఖర్చు తగ్గడంతో పాటు, స్థానిక గిరిజనులకు ఉపాధి దక్కుతుందని అభిప్రాయపడ్డారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్న పవన్‌కళ్యాణ్ సినీ రంగంపై మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో చాలా సుందరమైన ప్రదేశాలున్నాయని, సినిమా పరిశ్రమ ఇక్కడికి వచ్చి సినిమా షూటింగ్‌లు చేయాలని సూచించారు. విదేశాల్లో ఉండే అందమైన ప్రదేశాలు గిరిజన, ప్లలె ప్రాంతాల్లోనూ ఉంటాయని తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారిగా రజిత

బాధ్యతల స్వీకరణ

వేములవాడ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎఫ్ ఏ సీ గా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజిత ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సేవలో ప్రముఖ ఫిలిం డైరెక్టర్ పైడిపల్లి వంశీ

వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఫిలిం డైరెక్టర్ పైడిపల్లి వంశీ, సతీ సమేతంగా కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మైత్రి నిలయంలో, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు దాసరి దేవేందర్, హింగే శ్రీనివాస్ లు, డైరెక్టర్ వంశీకి రాజన్న చిత్రపటం అందజేశారు. అనంతరం డైరెక్టర్ పైడిపల్లి వంశీ, మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఇంటి ఇలవేల్పుగా భావిస్తామని, కోరిన కోరికలు తీర్చే రాజన్న ను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తాను కూడా ఈ వేములవాడ ప్రాంతానికి చెందిన వ్యక్తి నేనని అన్నారు. వారి వెంట కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, కిషన్ రెడ్డి, తదితరులు ఉన్నారు..

రాజన్న ఆలయ ఉద్యోగి పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించిన ఆలయ ఉద్యోగుల సంఘం

వేములవాడ:
రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీనివాస్ రెడ్డి పదవి విరమణ గావించిన సందర్భముగా ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కే శ్రీనివాస్ రెడ్డిని ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఆలయ ఈ రాజేష్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీమతి జయకుమారి మరియు పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీనివాస్ రెడ్డి ఈరోజు పదవి విరమణ గావించిన సందర్భముగా ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కే శ్రీనివాస్ రెడ్డిని ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఆలయ ఈ రాజేష్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీమతి జయకుమారి మరియు పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోనేడు 12వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

నందికమన్ చౌరస్తా నుంచి రాజన్న ఆలయం వరకు పాదయాత్ర

వేములవాడ సమగ్ర శిక్ష దీక్ష శనివారం 12వ రోజుకు చేరుకుంది. దీక్షలో భాగంగా శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు వేములవాడ నంది కమాన్ నుంచి రాజన్న ఆలయం వరకు పాదయాత్ర చేశారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయాలని, అంతవరకు పే స్కేల్ అమలయ్యేలా చూడాలని ఈ సందర్భంగా వారు రాజన్నను వేడుకున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కి తమ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఇచ్చిన హామీలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్, బిట్స్ నిర్వహించాలి

విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందికి ప్రశంశ , ప్రోత్సాహకాలు..
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరాల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు,ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ (గస్తీ) ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియ ంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ జిల్లా ఎస్పీ మహాజన్ సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. దొంగతనాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని, దొంగతనం కేసులల్లో ప్రతి రోజు కేసుల చేదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ,ఎస్ ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందిని అందినదించి ప్రశంశ ప్రోత్సాహకాలు అందించారు.

ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు , ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కొబ్బరి బోండాలు కొట్టే కత్తితో వ్యక్తిని హతమార్చిన నిందితుడు కటకటాలు

రషీద్ హత్య కేసును చేదించిన వేములవాడ పోలీసులు సిఐలు వీర ప్రసాద్, శ్రీనివాస్, ఎస్సైలు మారుతి, రమేష్ లను అభినందించిన ఏఎస్పీ

వేములవాడ:

వేములవాడ పట్టణంలో ఈనెల 18న దారుణ హత్యకు గురైన రషీద్ హత్య కేసును పోలీసులు ఎంతో చాకచక్యంగా చేదించారు. నిందితున్ని ఈరోజు పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు ఏఎస్పి శేషాద్రిని రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. మనోహర్ అనే వ్యక్తి తన భార్యతో కరీంనగర్ లో డాక్యుమెంట్ రైటర్ గా పనిచేస్తున్న రషీద్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే నేపంతోనే హత్యకు చేశాడని వివరించారు. దుబాయ్ లో ఉన్నటువంటి మనోహర్ తన భార్యతో రషీద్ అక్రమ సంబంధం పెట్టుకున్న విషయాన్ని తెలుసుకొని 45 రోజుల క్రితం వేములవాడకు వచ్చి రషీద్ కదలికలను గమనించాడు. తన భార్యతో రూమ్ లో ఏకాంతంగా ఉన్నటువంటి సమయంలో కొబ్బరి బొండాలు కొట్టే పదునైన కత్తితో రషీద్ పై దాడికి దిగడంతో రషీద్ అక్కడికక్కడే మృతి చెందిన విషయాన్ని నిర్ధారించుకొని పారిపోయాడని వివరించారు. నిందితుని కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చేయగా ఈరోజు శనివారం పట్టణంలోని మల్లారం రోడ్డులో నిందితుడు మనోహర్ ను పట్టుకుని రిమాండ్ కు తరలిస్తున్నట్లు మీడియాతో శేషాద్రిని రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసును చేదించిన పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ శ్రీనివాస్ ఎస్సైలు మారుతి, రమేష్ పోలీస్ సిబ్బందిని ఏఎస్పి అభినందించారు.

వేములవాడలోట్రాఫిక్ ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు

వేములవాడ : వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో ఫంక్షన్ హాల్ దగ్గర ట్రాఫిక్ ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై దిలీప్ హెచ్చరించారు. దీంట్లో భాగంగా పలువురు వాహనదారులకు జరిమానాలు కూడ విధించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శాసన సభ పదినిమిషాల ఆలష్యాన్ని తప్పుబట్టిన హరీశ్‌రావు

గత ప్రభుత్వంలో ఏనాడూ ఇలా జరగలేదు

హైదరాబాద్,డిసెంబర్ 21 : గత ప్రభుత్వం హయాంలో ఏనాడూ శాసన సమావేశాలు ఆలస్యంగా ప్రారంభం కాలేదని, ప్రజాప్రతినిధులే సభా నిబంధనలు పాటించకుంటే ఎలా అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. సమయం 10:10 కావొచ్చింది. ఈ సెషన్‌లో ఏ ఒక్క రోజు కూడా అసెంబ్లీ పది అంటే పది గంటలకు ప్రారంభం కాలేదు. మీరు లాస్ట్ సెషన్ చూడండి.. పదేండ్లు సభ నడిపితే.. పది అంటే పది గంటలకు కచ్చితంగా ఠంచన్‌గా సభ నడిపాం. సభ సమయ పాలన పాటించడం ముఖ్యం. ప్రతి రోజు ఈ సెషన్‌లో 5, 10, 15 నిమిషాలు ఆలస్యంగా సభ ప్రారంభం కావడం కరెక్ట్ కాదు. సభ అందరికీ ఆదర్శంగా ఉండాలి. మనమే ఇలా ఆలస్యంగా నడపడం కరెక్ట్ కాదని మనవి చేస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు.

ప్రపంచం మెచ్చిన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

(22 డిసెంబర్ : "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం" సందర్భంగా)

భారతీయ గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి సందర్భంగా 2012లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటనకు స్పందనగా ప్రతి ఏట 22 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా విద్యాలయాలు, యూనివర్సిటీలు, పౌరసమాజం ఘనంగా "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం (నేషనల్ మ్యాథమాటిక్స్ డే)" నిర్వహించడం కొనసాగుతున్నది. మానవ జీవన విధానంతో పాటు శాస్తసాంకేతిక అభివృద్ధికి గణితశాస్త్రం నిర్వహిస్తున్న పాత్రను ప్రచారం చేయడం, యువతతో పాటు విద్యార్థిలోకంలో రామానుజన్ స్ఫూర్తిని రగల్చడానికి జాతీయ గణితశాస్త్ర దినం దోహదపడే విధంగా నిర్వహించడం జరుగుతోంది. అతి క్లిష్టమైన సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణులు, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, పార్టీషన్ థియరీ, రామానుజన్ నెంబర్ లాంటి పలు గణిత సూత్రాలను ప్రతిపాదించిన శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభకు ప్రపంచ గణిత శాస్తవేత్తలు సహితం తమ అంగీకారాన్ని తెలుపడంతో భారతీయులందరికీ గర్వకారణం. ఉన్నత పాఠశాల విద్యను సహితం చక్కగా అభ్యసించని బాల గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చూపిన గణిత ప్రతిభ మనల్ని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. 22 డిసెంబర్ 1887న నేటి తమిళ నాడు ఈరోడ్ పట్టణంలోని తమిళ అయ్యంగార్ బ్రాహ్మణ కుటుంబంలో కమలతమ్మల్ – కుప్పుస్వామి దంపతులకు జన్మించిన శ్రీనివాస రామానుజన్ చిన్నతనం నుంచే స్వయం–శిక్షణతో గణితంలో రాణించడం జరిగింది. పాఠశాల విద్యను కూడా ఒక పద్ధతిలో అభ్యసించక పోవడం, ఇతర సబ్జెక్టుల్లో మక్కువ చూపకపోవడంతో ఎలాంటి పట్టా పొందలేక పోయారు. తన 11వ ఏటి నుంచే త్రికోణమితి, జ్యామితి లాంటి గణిత అంశాల్లోఅత్యంత ప్రతిభ కనబర్చుతూ పలు గణిత ప్రతిపాదనలు చేస్తూ అనేక గుర్తింపులు పొందడం జరిగింది. మద్రాస్ యూనివర్సిటీ నుంచి స్కాలర్‌షిప్ పొందిన రామానుజన్ ఇతర సబ్జెక్టుల్లో ఆసక్తి చూపకపోవడంతో డిగ్రీ పొందలేకపోయారు. 1911లో ఇండియన్ మ్యాథ్స్ జర్నల్‌లో పరిశోధన వ్యాసాన్ని సమర్పించినా రామానుజన్ ప్రపంచ గణిత మేధావుల దృష్టిని ఆకర్షించగలిగారు.

1913లో బ్రిటీష్ గణిత శాస్తవేత్త జిహెచ్ హార్డీ దృష్టిని ఆకర్షించిన శ్రీనివాసన్ రామానుజన్ కేంబ్రిడ్జ్ ట్రినిటీ కళాశాల స్కాలర్‌షిప్‌ను పొంది 1914లో ఇంగ్లాండ్‌కు చేరి హార్డీతో కలిసి గణిత పరిశోధనలు చేయడం ప్రారంభించాడం, తాను ప్రతిపాదించిన గణితశాస్త్ర సిద్ధాంతాలు పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం కావడం, 1918లో రాయల్ సొసైటీ ఆఫ్ లండల్ సభ్యత్వం పొందడం జరిగింది. 1917లో టిబీ సోకడం, అనారోగ్యాల పాలుకావడంతో 1919లో భారత్‌కు తిరిగి వచ్చారు. తన 32వ ఏట 26 ఏప్రిల్ 1920 రోజు తుది శ్వాస విడిచిన రామానుజన్ రాసిన మూడు నోట్‌బుక్స్‌లో ప్రతిపాదితమయిన పలు గణిత అంశాలు నేటికీ శాస్తవేత్తలకు నేటికీ కొరకరాని కొయ్యలుగానే మిగిలిపోయాయి.

రామానుజన్ 137వ జన్మదిన వేడుకల శుభవేళ నేడు సమస్త భారత పౌర సమాజంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత గణితవేత్తలా సహితం శ్రీనివాసన్ ప్రతిభకు సలాంలు కొడుతున్నారు. మూడు దశాబ్దాల కొద్ది కాలం పాటు మాత్రమే జీవించిన రామానుజన్ ప్రపంచ గణితశాస్త్ర పేజీల్లో సుస్థిర స్థానాన్ని పదిల పరుచుకొని ప్రపంచ యువతకు మార్గదర్శకులుగా, గణితశాస్త్ర అధ్యయనశీలురకు కూడా దేదీప్యమాన దారి దీపంగా నిలుస్తున్నారు.

దా: బుర్ర మధుసూదన్ రెడ్డి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

ఏడాది గడిచిన రైతులకు పూర్తి కానీ రుణమాఫీ

- హామీలు నెరవేర్చలేక సర్కారు కాలయాపన - 'రైతు భరోసా' లేకపోవడంతో అన్నదాతల ఇక్కట్లు
- బిఆర్ఎస్ యువ నాయకులు ప్రవీణ్ నాయక్

వికారాబాద్ డిసెంబర్ 22 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొర్రీలు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం వాల్య నాయక్ తాండకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో చేస్తానన్న రూ.2 లక్షల రుణమాఫీ, రెండు పంటలకు కలిపి రైతుభరోసా రెండు పంటలకు కలిపి ఒక్క ఎకరాకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తామన్నారు. వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచినా పూర్తి స్థాయిలో రుణమాఫీ కాకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. వానకాలం ముగిసిపోయినప్పటికీ ఇప్పటివరకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని, పెట్టుబడి కోసం మళ్లీ షావుకారులను ఆశ్రయించే స్థితికి అన్నదాతలు చేరుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పనులు మంజూరు చేయకపోగా.. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పనులకు ఆటంకాలు కలిగిస్తున్నదని, తాము ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం తగదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు చిల్లర చేష్టలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు.

మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో - ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

వికారాబాద్ డిసెంబర్ 22 : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ గణిత దినోత్సవ వేడుకలు పరిగి పట్టణంలోని పరిగి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో వివిధ గణిత శాస్త్ర ప్రదర్శన సంస్మృతిక కార్యక్రమాలు, తో పాటు వివిధ ఆట పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్థసారథి పంతులు, సేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ విన్నే ఈశ్వరప్ప, రాష్ట్ర ఓబిసి మోర్చా జనరల్ సెక్రెటరీ పెంటయ్య గుప్తా, హాజరై పాఠశాల ప్రిన్సిపల్ హరిత, ఉపాధ్యాయ బృందం సమక్షంలో వివిధ పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి బ్లాక్ బోర్డులు, నోటుబుక్కులు, స్వామి వివేకానంద జీవిత చరిత్ర గల, బుక్స్ అందజేశారు.తదనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, నరసింహ, గోవింద్, నాయక్ సిద్ధిక్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి,ఎస్టీ,అట్రాసిటీ మానేటరింగ్ కమిటీ మెంబెరుగా నియమితులైన సునార్కని రాంబాబు
-అనంతరం "నేతకాని"బిడ్డ సునార్కని రాంబాబును సన్మానించిన"నేతకాని"కుల నాయకులు
-నేతకాని కుల నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన సునార్కని రాంబాబు

ఏటూరునాగారం, డిసెంబర్ 21 ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని చింతగూడెం గ్రామానికి చెందిన "నేతకాని" బిడ్డా ములుగు జిల్లా ఎస్సి,ఎ స్టీ,అట్రాసిటీ మానేటరీంగ్ కమిటీ మెంబెర్ గా నియమి తులైన సునార్కని రాంబాబుని నేతకాని నాయకులు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో నేతకాని నాయకులు పాల్గొన్నారు నేతకాని కుల సంఘ జాతీయ అధ్యక్షులు గోమాస శ్రీనివాస్,మరియు పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లాకుంట వెంకటేష్ నేత,రాష్ట్ర నేతకాని కులసంఘం అధ్యక్షులు యాస్మూరి రాజమల్లు,ప్రొఫెసర్ జాడి ముసలయ్య, స్టిరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య మరియు ములుగు జిల్లా నేతకాని కుల సంఘ అధ్యక్షులు జాడి రాంబాబు మాట్లాడుతూ "నేతకాని" జాతి నుండి ములుగు జిల్లా ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ మానేటరీంగ్ కమిటీ మెంబెర్ గా మన "నేతకాని" కుల సంఘం నుండి నియమితులు అవ్వడం చాలా గర్వకారణం నేతకాని కులఅభివృద్ధికై ప్రతిక్షణం గళం విప్పాలని సూసించి ఇంకా ముందు ముందు మరెన్నో పదవులు పొందిలాని కోరారు ఆలాగే సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్కకి ధన్యవాదములు తెలియజేసారు అలాగే నేతకాని బిడ్డలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది మన హక్కులకై ప్రతి క్షణం పోరాడి ముందుకు వెళ్ళాలని సూచించారు.ఈ కార్యక్రమం నేతకానీ కుల సంఘ జాతీయ కార్యదర్శి సునార్కని నారాయణ, సీనియర్ నాయకులు సునార్కని బక్కయ్య, నేతకాని కుల సంఘ రాష్ట్ర యూత్ అధ్యక్షులు రాజకుమార్,రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

ఈ నెల 23 న ఎంటర్ ప్రేన్యూర్ అవేర్నెస్ ప్రోగ్రామ్

కొల్లాపూర్ డిసెంబర్ 21: నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డా. మల్లు రవి ఆదేశా అనుసారం ఎం.ఎస్.ఎం.ఈ బాలానగర్ ఆధ్వర్యంలోబిఈ నెల 23 సోమవారం నాడు మధ్యాహ్నం 2.00 గంటల నుండి 5.00 గంటల వరకునాగర్ కర్నూల్ లోని తేజ కన్వెన్షన్ ప్రాంగణంలోఅవార్డ్ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు ఎస్సి ఎస్టీ నిరుద్యోగ యువతకు ప్రేన్యూర్ పై అవ గాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధి లోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల నుండి మొత్తం 100 మంది యువత హాజరుకావాలని కోరారు.

కెటిఆర్ పై కేసు రాజకీయ కుట్ర - బిఆర్ఎస్ పార్టీ కుల్కచర్ల మండల మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్

వికారాబాద్ డిసెంబర్ 22 : కుల్కచర్ల ఈ ఫార్ములా రేస్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె టి ఆర్ పై కేసు నమోదు చేశారంటూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ కుల్కచర్ల మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ వివిద రూపాలుగా ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నందుకు కక్ష్య సాధింపుకు పాల్పుడుతుంది ప్రభుత్వం. ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తున్నారు. అవినీతితో కూడిన ప్రభుత్వ విధానాలను బట్టబయలు చేస్తున్నారు. దీన్ని సహించలేకపోతున్న రేవంత్ ప్రభుత్వం కె టి ఆర్ పై కక్ష్య కట్టి కేసు నమోదు చేసింది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం నిర్వహించాల్సిన బాధ్యతను కె టి ఆర్ నెరవేర్చుతుంటే నిరంకుశ విధానాలతో గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కోటి ఆశలతో ఏర్పడ్డ తెలంగాణ కె సి ఆర్,నాయకత్వంలో పదేళ్ళ ప్రశాంత వాతావరణంలో లో గణనీయమైన అభివృద్ధి ని సాధించింది.కె సి ఆర్ నాయకత్వంలో దేశంలోనే ధనిక రాష్ట్రంగా అవతరించింది.కానీ ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇమేజ్ ను దెబ్బతీసే కుట్ర చేస్తున్నది. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను ఇక్కట్లపాలు చేస్తున్నారు. తెలంగాణ అంటేనే నిరంకుశపాలన అనే విధంగా ఉంది ప్రస్తుత పరిస్థితి. ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ కె టి ఆర్ పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్న. రాజకీయ కక్ష సాధింపులు, డైవర్షన్ మాటలు మానుకుని పాలనపై దృష్టి పెట్టాలన్నారు.

విద్యార్థులకు సి టీం ఇన్చార్జి నర్సింలు అవగాహన సదస్సు

పూడూరు మండల డిసెంబర్ 23: పూడూరు మండల పరిధిలో చనుగో ముల్ గ్రామంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మరియు పరిగి డిఎస్పి శ్రీ శ్రీనివాస్ ఆదేశానుసారం తేదీ 21/12/2024 రోజున చనుగొముల్ పోలీస్ స్టేషన్ పరిది లోని, జడ్.పి.హెచ్.ఎస్ అంగడి చిటెంపల్లి స్కూల్ లో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింలు సమక్షంలో ఈ అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, మహిళ పై జరుగుతున్న నేరాలు. నిర్భయ చట్టం,POCSO Act గురించి. 100డైయల్ షీటీనం -181. సీసీ కెమెరాలు.బాల్య వివాహాలు.బాలకార్మికవ్యవస్థ. కమ్యూని టీ పోలిసింగ్. మానవ అక్రమ రవాణా.మద్యపాన నిషేధం.బ్యాంకింగ్ అవ్వెన్ మోసాలు. గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. Cyber crimes No: 1930 పై అవగాహన. వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛూరీనా మరియు అధ్యాపక బృందం. విద్యార్థిని విధ్యర్తులు పాల్గొన్నారు, షీటీం సభ్యులు మనీషా, శోభ రాణి పాల్గొన్నారు.ం

తైక్వాండో విద్యార్థులకు ఘనంగా సన్మానం

కొల్లాపూర్ డిసెంబర్ 21: సీఎం కప్ టోర్నమెంట్లో భాగంగా ఈనెల 20న కల్వకుర్తిలో నిర్వహించినఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి తైక్వాండో కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన సింగోటం గ్రామానికి చెందిన నాగరాజు ని, మంచి ప్రతిభ కనబరిచి సిల్వర్

మెడల్ సాధించిన మొల్లచింతలపల్లి గ్రామానికి చెందిన శ్రావణి ని, సిల్వర్ మోడల్ సాధించినయన్మన్ బెట్ల గ్రామానికి చెందిన శ్రావణిలను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దల సమక్షంలో శనివారం ఘనంగా సన్మానించారు. కోచ్ లు భాస్కర్ యాదవ్, ఉపేంద్ర, రవీందర్, మాస్టర్ శరబందలు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ముందు ముందు మరిన్ని విజయాలు తమ విద్యార్థులు సాధించాలని ప్రధానోపాధ్యాయులు,గ్రామ పెద్దలు, కోచ్ లు మాస్టర్ శరబంద విద్యార్థులకు తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ప్రోస్థటిక్స్ హ్యాండ్స్ పంపిణీ

కొల్లాపూర్ డిసెంబర్ 21:
చేతులు లేని నిరుపేద దివ్యాంగులకు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ శాఖ ఆధ్వర్యంలో జనవరి నెలలో హైదరాబాదులో బ్యాటరీ తో పని చేసే ప్రోస్తటిక్ హ్యాండ్ ను ఉచితంగా పంపిణీ చేస్తారని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులు అర్హత కలిగిన వారు నేరుగా రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయం మంత్రి జూపల్లి క్యాంప్ కార్యాలయంలో ఈనెల23.24 వ తేదీలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు..
కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా.వివరాలకు 9177050558 ను సంప్రదించాలన్నారు.

బాధితకుటుంబాన్నిపరామర్శించిన జూపల్లిరఘుపతి రావు

కొల్లాపూర్ డిసెంబర్ 21:
కొల్లాపూర్ మండలంకుడికిళ్ళ గ్రామానికిచెందినపోతుగంటిపెద్ద కురుమయ్య శనివారంహటాత్తుగామరణించారు.,మంత్రి జూపల్లి కృష్ణారావుముఖ్యఅనుచరులు కు డికిళ్ల సింగిల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతిరావు సందర్శించి పరామర్శించారు. కురుమయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు,కుడికిల్ల సింగల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతిరావుతోపాటు గ్రామ యువకులు ,తదితరులు ఉన్నారు

విశాఖలో బాలికల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

అమరావతి,డిసెంబర్ 21: ఒడిస్సా నుంచి అక్రమంగా బాలికలను రవాణా చేస్తున్న 11 మందిని విశాఖ రైల్వే పోలీసులు కాపాడారు. శనివారం ఉదయం కిరండో నుంచి విశాఖకు వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలులో ఇద్దరు మేజర్లు సహా 11 మంది బాలికలను అనుమానస్పదంగా గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. రవి అనే నిందితుడు నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి బాలికలను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దర్యాప్తులో బాలికలను ఒడిస్సాలోని నవరంగ్‌పూర్ ప్రాంతానికి చెందిన చిన్నారులుగా గుర్తించారు. పూర్తిస్థాయి దర్యాప్తు కోసం విశాఖ రైల్వే పోలీసులు కేసును ఒడిస్సా పోలీసులకు అప్పగించారు.

జగన్ కటౌట్ చూసినా బయపడుతున్న కూటమి నాయకులు

ఈవీఎంల వల్లే కూటమి గెలుపు : మాజీ మంత్రి రోజా

అమరావతి,డిసెంబర్ 21 : ఇన్నాళ్లూ జగన్‌మోహన్ రెడ్డిని చూస్తే భయపడ్డారు.. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి కటౌట్ చూసినా కూడా కూటమి నాయకులకు భయం పట్టుకుంటుందని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. అధికారులను అడ్డం పెట్టుకుని మరీ జగన్ బర్త్ డే వేడుకలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. తిరుపతి నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ.. ఈవీఎంలను మేనేజ్ చేయడం వల్లే కూటమి నేతలు గెలిచారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై నెల రోజుల్లోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని రోజా ఆరోపించారు. జగన్ అన్న నాయకత్వంలో ఆయనకు తోడుగా, అండగా ప్రజల పక్షాన పోరాటం చేద్దామని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని అన్నారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడు అవుతారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.తనపై కూటమి నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణలపైనా రోజా స్పందించారు.

మాజీ సీఎం జగన్‌కు సీఎం చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి,డిసెంబర్ 21 : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షనేత, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా, దీర్ఘాయుషుతో ఉండాలని కోరుకుంటున్నట్లు ట్విటర్‌లో పోస్టు చేశారు. అదేవిధంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీర్ఘాయుష్షు ఇవ్వాలని, ప్రజా సేవలో సుదీర్ఘకాలం ఉండాలని ఆకాంక్షించారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శోక సంద్రం లో మాజీ ఎమ్ యల్ ఏ మర్రి జనార్దన్ రెడ్డి కుటుంబం

నాగర్ కర్నూల్ : మాజీ ఏమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కుటుంబం అశ్రునయనాల మధ్య ముగిసిన మర్రి జంగిరెడ్డి గారి అంత్యక్రియలు ,హాజరైన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు ,బీరం హర్షవర్ధన్ రెడ్డి,%దీ=ా% పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాప్ రెడ్డి ,నాగం శశిధర్ రెడ్డి,మాదాషీ విజయ్ కుమార్ , హౌడేకరర్ కరన్ లాల్, బాబు రావు, భాస్కర్ గౌడ్ మరియు దిలీప్ చారి పెద్దఎత్తున హాజరైన పార్టీ నాయకులు,కార్యకర్తలు మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి గారి తండ్రి గారైనా మర్రి జంగిరెడ్డి గారు ఈరోజు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిస్తా పొందుతూ మరణించడం జరిగింది ఆయన అంత్యక్రియలు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి స్వగ్రామమైన తిమ్మజిపేట మండలంలోని నేరాళ్లపల్లి గ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిసిన అంత్యక్రియలు,ఈ కార్యక్రమంలో నెరళ్లపల్లి గ్రామ ప్రజలు ,%దీ=ా%పార్టీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు ,ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు

సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఫి జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముళ్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

పూర్వకాలపు పంటే అయినా..

సోర్ఘం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఫి జొన్న, పచ్చ జొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముళ్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముళ్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చుంటున్నారు.

ఆశాజనకంగానే ఉంది

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

రైతులకు మంచి లాభాలొస్తాయి

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాలరెడ్డి, సీడ్ ఆర్గనైజర్

సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలల

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు- విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

'సేవ్ సాయిల్' లక్ష్యంగా..

విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్షితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

తొలి సంవత్సరమే మంచి ఫలితాలు

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

చెలక- సేద్యం పేరుతో..

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక-సేద్యం అనే పేరుతో ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

ఉద్యోగంలో తృప్తి లేదు..

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధిం చాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

'ప్రకృతి వ్యవసాయం' చేయాలిడ..

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

బుగ్గ సేంద్రియ పాలు.!

చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు.సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు.సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో-4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో-4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/-ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/-ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కుడా ఉత్పత్తి చేసాడు.ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు ముసుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డైరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి.వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశువులకు సరి కొత్తగా పశువుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్ధతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడెడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు. ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /- లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/- లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది.

ఇతనిని ఆదర్సముగా మరి కొందరు అదే ల్కెన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మాములుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్సంగా నిలిచాడు.

రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. గత ఏడాది ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80-90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.

యంత్రం ఎలా పనిచేస్తుంది?

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18-20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5-10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

మీ ముఖం తెల్లగా కాంతివంతంగా

ఉండాలంటే

ఇంటిపట్టున ఉంటే ముఖం బాగున్నట్లు బయటతిరుగుతుంటే కాస్త నల్లబడుతున్నట్లు అనిపిస్తుంది. పైగా అందరూ ఎందుక అలా నల్లపూస వైపుతున్నావు అని కామెంట్ చేసిన చాలా బాధనిపి స్తుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉద్యోగాలని, చదువులని బయటకు వెళ్లని తప్పని స్థితి అలాంట ప్పుడు మన ఇంట్లో ఉండే ఈ చిట్కాలతో ముఖాన్ని కాంతివంతంగా చేసుకోవచ్చు అవేమిటో చూస్తేద్దామా టేబుల్ స్పూను పంచదార పొడిలో స్పూను వేడినీళ్లు పోసి కలపాలి. దీన్లో రెండు టీస్పూన్ల పచ్చిపాలు, స్పూను అలోవెరా జెల్ వేసి కలపాలి. శుభ్రంగా కడిగిన ముఖానికి ఈ మిశ్రమాన్ని రాసి మర్దన చేయాలి. పది నిమిషాలపాటు ఆరనిచ్చి కడిగేయాలి. వారానికి మూడుసార్లు ఈ ప్యాక్ వేయడం వల్ల తేమ అంది, చర్మం పట్టులా నిగారింపుతో మెరుపులీనుతూ కనిపిస్తుంది. మన కూరల్లో వాడే జీలకర్ర ముఖవర్చస్సుకు చాలా బాగా ఉపయోగపడుతుంది. జీకర్ర రెండు కప్పుల నీళ్లో మరిగించి ఆ నీటితో ముఖం కడుక్కుంటే వృద్ధాప్య లక్షణాలను నివారిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ 'ఈ' వృద్ధాప్యానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కోవడానికి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అంతే కాదు! జీలకర్ర గింజలు మొటిమలు, వాటి తాలుకా మచ్చలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ రుగ్మతలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. టాక్సిన్స్‌ను కూడా తొలగిస్తుంది తద్వారా చందమామలాంటి ప్రకాశవం తమైన ముఖం మీ సొంతం అవుతుంది. మంచి ఫలితాల కోసం క్రమం తప్పకుండా చేయండి. అలాగే ముఖం అందంగా ఉన్న జుట్టు డల్‌గా ఊడిపోతున్న అందంగా కనిపించరు కదా వీటితో పాటు మీ మిమల్ని మరింత అందంగా కనిపించేలా చేసేందుకు మీ శిరోజాలను ఈ చిట్కాతో సంరక్షించుకోండి.

జుట్టు రాలడాన్ని తగ్గించే డికాషన్....మరుగుతున్న రెండు గ్లాసుల నీటిలో మూడు టేబుల్ స్పూన్ల టీపొడి, పది గులాబీ పువ్వులు వేసి పదినిమిషాలపాటు మరిగించాలి. తరువాత చల్లారనిచ్చి వడగట్టి డికాషన్‌ను సీసాలో పోయాలి. తలస్నానం చేసిన జుట్టుకు ఈ డికాషన్‌ను పట్టించి, టవల్ చుట్టుకోవాలి. నీటితో కడగకూడదు. ఇది కండీషనర్‌లా పనిచేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

వానాకాలం నొప్పులెందుకో..

కొందరికి వానాకాలంలో కీళ్ల నొప్పులు తలెత్తుతుంటాయి. దీనికి కారణమేంటన్నది కచ్చితంగా తెలియదు. పరిశోధనల్లోనూ స్పష్టంగా బయటపడలేదు. కొన్ని పరిశోధనలు అవునంటే, కొన్ని కాదంటున్నాయి. అయితే వాతావరణంలో మార్పులు కీళ్ల నొప్పులకు కారణం కావొచ్చని నిపుణులు భావిస్తుంటారు. వానలు కురవటానికి ముందు వాతావరణంలో గాలి పీడనం తగ్గుతుంది. అప్పుడు శరీరం మీద గాలి పీడనం తక్కువగా పడుతుంది. ఫలితంగా కండరాలు, కండర బంధనాలు, కీళ్ల చుట్టూ ఉండే ఇతర కణజాలాలు వ్యాకోచిస్తాయి. దీంతో కీళ్ల మీద ఒత్తిడి పెరిగి నొప్పికి దారితీయొచ్చు. కీళ్లనొప్పులు, ఇతరత్రా దీర్ఘకాల నొప్పులతో బాధపడేవారు ఇలాంటి అసౌకర్యానికి గురవుతుంటారు. వాతావరణం సద్దుమణిగాక గాలి పీడనమూ సర్దుకుంటుంది. నొప్పులూ తగ్గుతాయి. ఇదొక్కటే కాదు, ఇతరత్రా అంశాలూ నొప్పులకు కారణం కావొచ్చు. వానలు పడుతున్నప్పుడు బయటకు వెళ్లటం కుదరకపోవచ్చు. ఎక్కువసేపు ఇంట్లోనే ఉండాల్సి వస్తుంది. ఎక్కువసేపు కదలకుండా కూర్చుంటే కండరాలు, కీళ్లు బిగుసుకుపోయి నొప్పి పుట్టొచ్చు. ఆకాశం మబ్బు పట్టినప్పుడు మూడ్ కూడా మారిపోవచ్చు. నొప్పుల వంటి ప్రతికూల అంశాల మీదికి దృష్టి మళ్లొచ్చు. నొప్పుల గురించి ఆలోచిస్తుంటే అవి మరింత ఎక్కువవుతాయి కూడా. 'వానలు పడుతున్నాయి, ఇక నొప్పులు మొదలవుతాయి' అనే భావన కూడా నొప్పులు తీవ్రం కావటానికి కారణం కావొచ్చు.

తగ్గించుకునేదెలా? పరిశోధనల్లో రుజువైనా, కాకపోయినా వాతావరణం మారినప్పుడు కీళ్ల నొప్పులు వేధిస్తుంటే ఉపశమనం కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీంతో కండరాలు, ఎముకలు బలోపేతమై కీళ్ల మీద ఒత్తిడి తగ్గుతుంది. ఒకేదగ్గర కూర్చోవటం కన్నా అటూఇటూ నడవటం మేలు. ఆరుబయటకు వెళ్లటం కుదరకపోతే ఇంట్లోనైనా నడవాలి. ట్రెడ్‌మిల్ మీద నడిచినా మంచిదే. బరువు పెరిగితే కీళ్లు, మోకీళ్లు, తుంటి మీద ఎక్కువ భారం పడుతుంది. నొప్పులూ పెరుగుతాయి. కాబట్టి అధిక బరువుంటే తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. మామూలు బరువుతో ఉంటే పెరగకుండా చూసుకోవాలి. నొప్పులు తగ్గటానికి వేడి కాపడం తోడ్పడుతుంది. గోరు వెచ్చటి నీటిని సీసాలో పోసి, నొప్పి ఉన్నచోట అద్దుకోవచ్చు. తువ్వాలును వేడి నీటిలో ముంచి, పిండి అయినా అద్దొచ్చు. వీలుంటే హీటింగ్ ప్యాడ్స్ వాడుకోవచ్చు. గోరు వెచ్చటి నీటితో స్నానం చేసినా ఉపశమనం లభిస్తుంది. ఒంట్లో నీటి శాతం తగ్గితే కీళ్ల కదలికలు సరిగా సాగవు. కాబట్టి వానాకాలమైనా తగినంత నీరు తాగాలి. రోజంగా అప్పుడప్పుడూ నీరు తాగటం మరీ మంచిది.

జీవక్రియా వేగాన్ని...

పెంచేదెలా?

పనులు, వ్యాయామం చేస్తున్నప్పుడే కాదు.. కూర్చున్నప్పుడు, విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, చదువుతున్నప్పుడు కూడా ఒంట్లో కేలరీలు ఖర్చవుతాయి. ఇదో నిరంతర ప్రక్రియ. గుండె కొట్టుకోవటం, శ్వాస తీసుకోవటం వంటి పనులన్నింటికీ శక్తి అవసరం. ఇందుకోసం శరీరం కేలరీలను వినియోగించుకుంటుంది. ఇలా శరీరం నిరంతరం కేలరీలను వినియోగించుకోవటాన్ని జీవక్రియ (మెటబాలిజమ్) అంటాం. మరి దీన్ని పెంచుకునే మార్గమేదైనా ఉందా? శరీరం పనిచేయటానికి అవసరమైన కనీస కేలరీల సంఖ్యను మూల జీవక్రియా వేగం (బేసల్ మెటబాలిక్ రేట్- బీఎంఆర్) అంటారు. ఇది అందరిలో ఒకేలా ఉండదు. వయసు, ఎత్తు, బరువు, ఆడ, మగ, కండరం-కొవ్వు నిష్పత్తి, జన్యువుల వంటి వాటిని బట్టి మారిపోతూ ఉంటుంది. ఆన్‌లైన్‌లో కనిపించే చాలా బీఎంఆర్ కాలిక్యులేటర్లు హారిస్ బెనెడిక్ట్ సూత్రం ప్రకారం మూల జీవక్రియా వేగాన్ని పేర్కొంటాయి. స్మార్ట్‌వాచ్‌ల వంటివీ ఈ సూత్రం ప్రకారమే రోజుకు ఎన్ని కేలరీలను ఖర్చు చేస్తున్నామో చూపిస్తాయి. ఇలాంటి టూల్స్, పరికరాలు పేర్కొనే జీవక్రియా వేగం ఉజ్జాయింపే గానీ అదే కచ్చితమని అనుకోవటానికి లేదు. సాధారణంగా విశ్రాంతి సమయంలో నిమిషానికి ఒక కేలరీ ఖర్చువుతుందని చెప్పుకోవచ్చు. చాలామందిలో రోజుకు ఖర్చయ్యే కేలరీల్లో 60% నుంచి 70% వరకు మూల జీవక్రియా సూచికి సంబంధించిందే. మిగతా కేలరీలు నడవటం, రోజువారీ పనులు చేస్తున్నప్పుడు వినియోగమవుతాయి. అదే వ్యాయామం చేసినట్టయితే ఇంకాస్త ఎక్కువగా కేలరీలు ఖర్చవుతాయి.



కండర వృద్ధితో పెంపు... మూల జీవక్రియా వేగాన్ని పెంచుకోవచ్చు. ఇందుకోసం చేయాల్సిందల్లా కండరాల మోతాదును పెంచుకోవటం. శరీరం ఎక్కువ శక్తిని వినియోగించుకోవటానికి కండరాలు తోడ్పడతాయి. కండర మోతాదు ఎక్కువగా ఉంటే విశ్రాంతి సమయంలోనూ కేలరీలు అధికంగా ఖర్చవుతాయి. అందువల్ల బరువు తగ్గటానికి ప్రయత్నించేవారు కండరాన్ని కాపాడుకోవటం చాలా ముఖ్యం. బరువు తగ్గే ప్రయత్నంలో కండర మోతాదు తగ్గితే జీవక్రియా వేగమూ నెమ్మదిస్తుంది. దీంతో బరువు తగ్గటం అటుంచి, పెరిగే ప్రమాదముంది. కాబట్టి వ్యాయామం చేయటం మంచిది. ఇది కేలరీలు ఖర్చవ్వటానికే కాదు.. శక్తిని వినియోగించుకునే కండరాలు పుంజుకోవటానికీ తోడ్పడుతుంది. తగినంత ప్రొటీన్ తినటమూ ముఖ్యమే. ఇంది కండర వృద్ధికి దోహదం చేస్తుంది. అలాగే ఒత్తిడిని తగ్గించుకోవాలి. కంటి నిండా నిద్రపోవాలి.

అల్పాహారం 8 గంటల్లోపే!

ఏం తింటున్నామనేదే కాదు, ఎప్పుడు తింటున్నామన్నదీ ముఖ్యమే. ఉదయం అల్పాహారం విషయంలో దీనికి మరింత ప్రాధాన్యముందని ఐఎస్‌గ్లోబల్ అధ్యయనం పేర్కొంటోంది. ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారితో పోలిస్తే ఉదయం 8 గంటల్లోపే టిఫిన్ తిన్నవారికి మధుమేహం ముప్పు 59% వరకు తగ్గుతున్నట్టు తేలింది మరి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ చేయకపోవటం, పొగ తాగటం వంటి కారకాలు టైప్ 2 మధుమేహం ముప్పు పెరిగేలా చేస్తుంటాయి. వీటికిప్పుడు మరోటీ జోడించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. అదే ఆహారం తినే సమయం. నిజంగానే తిండి వేళలు జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్), రక్తంలో గ్లూకోజు, కొలెస్ట్రాల్ మోతాదుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కొన్ని అధ్యయనాలే తిండి వేళల మీద దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ఆహార వేళల మధ్య ఎడమ, తినే సమయం, టైప్2 మధుమేహం మధ్య సంబంధాన్ని గుర్తించటానికి ఐఎస్‌గ్లోబల్ పరిశోధకులు ప్రయత్నించారు. మొత్తం 1,03,312 మంది ఆహార అలవాట్లను విశ్లేషించారు. తొలి రెండేళ్ల సగటు ఆహార పద్ధతుల ఆధారంగా ఏడేళ్లకు పైగా వారి ఆరోగ్య తీరుతెన్నులను పరిశీలించారు. వీరిలో కొత్తగా 963 మంది మధుమేహం బారినపడగా.. రోజూ ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారికి ముప్పు గణనీయంగా ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. శారీరకంగా చూస్తే ఇది సబబే. ఎందుకంటే అల్పాహారం మానేయటం వల్ల గ్లూకోజు, కొలెస్ట్రాల్ నియంత్రణ గతి తప్పుతుంది. ఇన్సులిన్ హార్మోన్ మోతాదులూ అస్తవ్యస్తమయ్యే అవకాశమూ ఉంది. అల్పాహారమే కాదు. రాత్రి భోజనం ఆలస్యంగా చేసేవారికీ.. అంటే రాత్రి 10 గంటల తర్వాత తినేవారికీ మధుమేహం ముప్పు పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. తక్కువ తక్కువగా రోజుకు ఐదు సార్లు తినేవారికైతే ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది. అలాగే ఎక్కువసేపు ఉపవాసం ఉన్నవారి విషయంలోనూ ఉదయం 8 గంటల్లోపు అల్పాహారం, పెందలాడే రాత్రి భోజనం చేస్తేనే మంచి ఫలితం కనిపిస్తున్నట్టు తేలటం గమనార్హం. రోజులో తొలి ఆహారం ఉదయం 8 గంటల్లోపు, రాత్రి ఆహారం సాయంత్రం 7 లోపు చేస్తే మధుమేహం ముప్పు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని పరిశోధకులు వివరిస్తున్నారు. ఇలాంటి ఆహార పద్ధతితో రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టూ ఐఎస్‌గ్లోబల్ గతంలో నిర్వహించిన అధ్యయనంలోనూ వెల్లడైంది. మొత్తమ్మీద మధుమేహం, ఇతర సమస్యల నివారణకు ఆహారం, జీవ గడియారం, ఆరోగ్యం మధ్య సంబంధం (క్రోనోన్యూటిషన్) బలమైన ప్రభావం చూపుతున్నట్టు రుజువవుతోంది.

పనుల వేగంతో క్యాన్సర్ దూరం!

ఇంటిపని వేగంగా చేస్తున్నారా? షాపింగ్ మాల్‌లో చాలా బరువైన వస్తువులను మోస్తున్నారా? వేగంగా నడుస్తున్నారా? పిల్లలతో కలిసి వేగంగా ఆడుకుంటున్నారా? అయితే క్యాన్సర్ ముప్పు తగ్గించుకున్నట్టే. రోజులో అప్పుడప్పుడూ వేగంగా చేసే ఇలాంటి పనులకు సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులు పెట్టిన పేరు 'విగరస్ ఇంటర్‌మిటెంట్ లైఫ్‌స్టైల్ ఫిజికల్ యాక్టివిటీ' (వీఐఎల్‌పీఏ) అని. ఒక నిమిషం కన్నా తక్కువసేపు వేగంగా చేసే ఇలాంటి శారీరక శ్రమతో కొన్ని క్యాన్సర్ల ముప్పు 32% వరకూ తగ్గుతుండటం గమనార్హం. వ్యాయామం చేయని 22వేల మంది ఆరోగ్య సమాచారాన్ని ఏడేళ్ల పాటు పరిశీలించి శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. శారీరక శ్రమ చేయనివారితో పోలిస్తే దీన్ని కేవలం నాలుగు నిమిషాల సేపు చేసినా క్యాన్సర్ ముప్పు గణనీయంగా తగ్గుతున్నట్టు కనుగొన్నారు. అత్యధిక వేగంగా చేసే హెచ్‌ఐఐటీ వ్యాయామ పద్ధతి సూత్రాలు వీఐఎల్‌పీకీ కొంతవరకు వర్తిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. వ్యాయామం, శారీరక శ్రమ చేయనివారికి రొమ్ము, ఎండోమెట్రియల్, పెద్దపేగు క్యాన్సర్ల వంటి వాటి ముప్పు పెరుగుతున్నట్టు ఇప్పటికే తేలింది. కానీ కాసేపు వేగంగా చేసే పనుల ప్రభావం గురించే తెలియదు. "మధ్యవయసు వారిలో చాలామంది రోజూ వ్యాయామం చేయరు. ఇది క్యాన్సర్ ముప్పు పెరిగేలా చేస్తుంది. అయితే నడక, మెట్లు ఎక్కటం వంటి వాటిని గుర్తించే స్మార్ట్‌వాచ్‌ల రాకతో అప్రయత్నంగా వేగంగా చేసే పనులను గుర్తించటం సాధ్యమైంది. ఇలాంటి పనులను కొద్ది నిమిషాల సేపు చేసినా మొత్తంగా క్యాన్సర్ల ముప్పు 18% వరకు తగ్గుతోంది. కొన్ని క్యాన్సర్ల ముప్పు 32% వరకూ తగ్గుతోంది" అని అధ్యయనానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ స్టమటకిస్ చెబుతున్నారు. అప్పుడప్పుడూ వేగంగా చేసే పనులతో శరీర కదలికల వేగం పుంజుకోవటం, గుండె-ఊపిరితిత్తుల సామర్థ్యం ఇనుమడించటం క్యాన్సర్ ముప్పు తగ్గటానికి దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. శారీరక శ్రమతో ఇన్సులిన్ గ్రాహకత్వం పెరగటం, దీర్ఘకాల వాపు ప్రక్రియ తగ్గటమూ దీనికి కారణం కావొచ్చని అనుకుంటున్నారు. ఇంటి పనులు వేగంగా చేయటానికి ఎలాంటి ఖర్చూ కాదని, అందువల్ల క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవటానికిది ఒక సాధనంగా ఉపయోగపడగలదని భావిస్తున్నారు.

గర్భిణుల పోషణ లేవిపిల్లలకు శాపం!

పెద్దయ్యాక జబ్బుల గురించి ఆలోచిస్తుంటాం గానీ దీనికి బీజం మనం తల్లి కడుపులో ఉండగానే పడుతుంది. ముఖ్యంగా తల్లికి సరైన పోషణ లభించకపోతే పుట్టబోయే పిల్లల మీద గణనీయ మైన ప్రభావం చూపుతుంది. అయినా ప్రపంచవ్యాప్తంగా గర్భిణుల్లో పోషణలేమి ఇప్పటికీ సమస్యగానే మిగిలిపోయింది. గర్భధారణ సమయంలో తగినంత పీచు పదార్థం తీసుకోకపోతే పిల్లల మెదడులోని నాడుల పనితీరు దెబ్బతింటున్నట్టు జంతువుల మీద నిర్వహించిన అధ్యయ నాలు చెబుతున్నాయి. మనుషుల్లోనూ ఇలాంటి ప్రభావమే కనిపిస్తున్నట్టు జపాన్ పరిశోధకులు తొలిసారిగా గుర్తించారు. గర్భధారణ సమయంలో పోషణలేమికీ పిల్లల్లో నాడుల అభివృద్ధి ఆలస్యం కావటానికీ సంబంధం ఉంటున్నట్టు తమ అధ్యయనం మరోసారి నిరూపించిందని యూనివర్సిటీ ఆఫ్ యమనషికి చెందిన డాక్టర్ కునియో మియాకే చెబుతున్నారు. గర్భిణుల్లో చాలామంది ఆహారం ద్వారా తగినంత పీచు పదార్థం తినరు. దీని ప్రభావం ఎలా ఉంటుందో గుర్తించటానికి పరిశోధకులు ప్రయత్నించారు. గర్భధారణ సమయంలో పీచు తగినంత తిన్న వారికి పుట్టిన పిల్లలతో పోలిస్తే, పీచు తక్కువగా తిన్నవారికి పుట్టినవారి మెదడులోని ఆయా భాగాల్లో నాడుల అభివృద్ధి మందగించినట్టు తేలింది. వీరిలో సంభాషణ, సమస్యల పరిష్కారం, వ్యక్తి-సామాజిక నైపుణ్యాలు తక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. శరీరంలో చిన్న కండరాల సమన్వయంతో పాటు పెద్ద అవయవ భాగాల కదలికలు, సమన్వయం కూడా ఆలస్యమైనట్టు గుర్తించారు. పిల్లల్లో ముమ్ముందు సమస్యలు తలెత్తకుండా చూసుకోవటానికి గర్భిణులకు ఆహారం విషయంలో మార్గదర్శకాలు అవసరమని ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.

ఇంటర్నేషన్ క్రికెట్‌లో టెస్టులు, వన్డేలతో పాటు టీ20ల్లో అశ్విన్ తీసిన చివరి వికెట్ ఎవరిదంటే?

టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. అశ్విన్ రిటైర్‌మెంట్ క్రికెట్ వర్గాలతో పాటు అభిమానులను షాక్‌కు గురిచేసింది. ఆస్ట్రేలియా గడ్డపై ... టెస్ట్ సిరీస్ మధ్యలోనే కెరీర్‌కు అశ్విన్ గుడ్‌బై చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. అశ్విన్ రిటైర్‌మెంట్‌వెనుక ఏదో పెద్ద కారణమే ఉండి ఉంటుందని పుకార్లు షికారు చేస్తోన్నాయి. అశ్విన్ రిటైర్‌మెంట్ ప్రకటించేలా టీమ్ మేనేజ్‌మెంట్ చేసిందని ఫ్యాన్స్ విమర్శలు గుప్పిస్తోన్నారు.అశ్విన్ రిటైర్‌మెంట్ వెనుక అవమానాలు ఉండొచ్చు అంటూ అతడి తండ్రి చేసిన కామెంట్స్ క్రికెట్ వర్గాల్లో కలకలాన్ని రేపుతోన్నాయి. అశ్విన్ రిటైర్‌మెంట్‌పై అతడి భార్య ప్రీతి ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. అశ్విన్ రిటైర్‌మెంట్ గురించి కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు కోచ్ గంభీర్‌కు మాత్రమే తెలుసునని, కోహ్లితో పాటు మిగిలిన క్రికెటర్లు కూడా అశ్విన్ రిటైర్‌మెంట్ ప్రకటనతో షాక్ అయ్యారని తెలుస్తోంది.106

టెస్ట్‌లు...కాగా పధ్నాలుగేళ్ల సుదీర్ఘ కెరీర్‌లో అశ్విన్ 106 టెస్ట్‌లు, 116 వన్డేలు, 56 టీ20 మ్యాచ్‌లు ఆడాడు అశ్విన్. టెస్ట్‌లో 537 , వన్డేల్లో 156, టీ20లో 72 వికెట్లు తీశాడు అశ్విన్. బౌలర్‌గానే కాకుండా బ్యాట్‌తో అశ్విన్ సత్తా చాటాడు. టెస్ట్‌లో 3503 రన్స్ చేశాడు. ఆరు సెంచరీలు, పధ్నాలుగు హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో 707 రన్స్ మాత్రమే సాధించాడు.టెస్ట్‌ల్లో అశ్విన్ తీసిన చివరి వికెట్ ఎవరిదంటే?టెస్ట్‌ల్లో చివరగా మిచెల్ మార్ష్‌ను ఔట్ చేశాడు అశ్విన్. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కేవలం పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రమే స్థానం దక్కించుకున్న అశ్విన్ పద్దెనిమిది ఓవర్లు వేసి 53 పరుగులు ఇచ్చి కేవలం ఒక్క వికెట్ సాధించాడు. ఆ వికెట్ మిచెల్ మార్ష్‌ది కావడం గమనార్హం.వన్డేల్లో లాస్ట్ వికెట్...వన్డేల్లో అశ్విన్ తీసిన లాస్ట్ వికెట్ కూడా ఆస్ట్రేలియన్ క్రికెటర్‌దే కావడం గమనార్హం. 2023 వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో కామెరూన్ గ్రీన్‌ను అశ్విన్ ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో కూడా అతడు ఒకే వికెట్ తీశాడు.

ఈ మ్యాచ్‌లో టీమిండియా విజ యం సాధించింది.జింబాబ్వే క్రికెటర్...టీ20ల్లో టీమి ండియా తరఫున అశ్విన్ బరిలో దిగి రెండేళ్లు దాటిపోయింది. చివరగా 2022లో టీ20 వరల్డ్ కప్ ఆడాడు అశ్విన్. టీ20ల్లో అశ్విన్‌కు గమనార్హం.

భారత మాజీ స్టార్ క్రికెటర్‌కు అరెస్ట్ వారెంట్.. కేసు ఏంటంటే..

భారత మాజీ స్టార్ క్రికెటర్‌కు అరెస్ట్ వారెంట్.. కేసు ఏంటంటే..టీమిండియా మాజీ స్టార్ బ్యాటర్ రాబిన్ ఊతప్ప చిక్కుల్లో పడ్డాడు. అతడిపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్? (పీఎఫ్)కు సంబంధించిన మోసం కేసులో అతడికి నోటీసులు జారీ అయ్యాయి. ఊతప్పకు చెందిన ఓ క్లాతింగ్ కంపెనీ విషయంలో ఈ మోసం జరిగినట్టు ఈపీఎఫ్‌వో అధికారులు గుర్తించారు.గడువులోగా చెల్లించకపోతే..డిసెంబర్ 27లోగా ఉద్యోగులకు చెందిన రూ.24లక్షల బకాయిలను ఈపీఎఫ్?వోకు కట్టకపోతే రాబిన్ ఊతప్ప అరెస్ట్ కావాల్సి వస్తుందని వారెంట్‌లో ఉంది. ఉద్యోగుల జీతాల్లో నుంచి కట్ చేస్తున్న మొత్తాన్ని ఈపీఎఫ్?లో జమ చేయడం లేదని అధికారులు గుర్తించారు. దీనిపైనే పీఎఫ్ రీజనల్ కమిషనర్ సుధాక్షరి గోపాల్ రెడ్డి.. ఊతప్పకు వారెంట్ జారీ చేశారు.కేసు ఇదే..సెంచరీ లైఫ్‌స్టైల్ బ్రాండ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ క్లాతింగ్ బ్రాండ్‌ను రాబిన్ ఊతప్ప బెంగళ ూరులో నడుపుతున్నాడు. ఆ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న వారి వేతనాల్లో నుంచి పీఎఫ్ కోసం కోత విధించిన సుమారు రూ.24లక్షలను ఈపీఎఫ్‌వోలో జమ చేయలేదు. దీంతో దీన్ని మోసంగా పరిగణించి ఈపీఎఫ్‌వో అధికారి అరెస్ట్ వారెంట్ ఇచ్చారు.డిసెంబర్ 4నే అరెస్ట్ వారెంట్ జారీ చేసినా మళ్లీ తిరిగి వచ్చిందని సుధాక్షరి తెలిపారు. "పులకేషినగర్‌లోని తన ఇంట్లో రాబిన్ ఊతప్ప లేరు. అందుకే డిసెంబర్ 4న జారీ చేసిన అరెస్ట్ వారెంట్ తిరిగి వచ్చింది" అని వెల్లడించారు. ఊతప్ప ప్రస్తుతం దుబా యీలో ఉన్నట్టు తెలుస్తోంది. వారెంట్ మళ్లీ జారీ చేయాలని, డిసెంబర్ 27లోగా బకాయిలు చెల్లించకపోతే అరెస్ట్ చేయాలని పోలీసులకు ఈపీఎఫ్?వో అధికారి సూచనలు ఇచ్చారు.రాబిన్ ఊతప్ప భారత్ తరఫున 46 వన్డేలు ఆడి 934 పరుగులు చేశాడు. ఆరు అర్ధ శతకాలు బాదాడు. 13 అంతర్జాతీయ టీ2 0ల్లో 249 రన్స్ చేశాడు. ఐపీఎల్‌లో ఊతప్ప ఎక్కువగా సక్సెస్ అయ్యాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెం గళూరు, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, పుణె వారి యర్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ఆడాడు. దూకుడైన బ్యాటిం గ్‌తో చాలా మ్యాచ్‌ల్లో అదరగొట్టాడు. 2014లో కోల్‌కతా నైట రైడర్స్ ఐపీఎల్ టైటిల్ గెలువడంతో ఊతప్ప కీలకపాత్ర పోషించాడు.

ఆరోగ్య బీమాపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వాయిదా..!

జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ తగ్గించాలన్న నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. శనివారం జై సల్మేర్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. బీమా రంగంపై ఏర్పాటైన మంత్రుల బృందానికి సారధ్యం వహిస్తున్న బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి మాట్లాడుతూ జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపుపై మరింత చర్చ జరపాల్సిన అవసరం ఉందని శనివారం చెప్పారు. జనవరిలో మరోమారు మంత్రుల బృందం సమావేశం అవుతుందన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపుపై ప్రతిపాదించడానికి ముందు మరోసారి తమ మంత్రుల బృందం సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. గ్రూప్ ఇన్సూరెన్స్, వ్యక్తిగత బీమా పాలసీ లేదా సీనియర్ సిటిజన్ల బీమా పాలసీ తదితర అంశాలపై మరోసారి చర్చిస్తామన్నారు.ఇంతకుముందు సామ్రాట్ చౌదరి కన్వీనర్‌గా బీమాపై జీఎస్టీ హేతుబద్ధీకరణ మంత్రుల బృందం.. రూ.5 లక్షల వరకూ సీనియర్ సిటిజన్ల ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీపై జీఎస్టీ ఐదు శాతానికి తగ్గించాలని సామ్రాట్ చౌదరి బృందం ప్రతిపాదించింది. బీమా పాలసీల ప్రీమియంలపై జీఎస్టీ తగ్గించడం వల్ల తమ ఆదాయం పడిపోతుందని పలు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమాపై 18 శాతం జీఎస్టీ రేటు యధాతథంగా కొనసాగుతుంది.

ఐదేళ్లలో రూ. 1 లక్షను రూ. 76 లక్షలు చేసిన మల్టీ బ్యాగర్ స్టాక్ ఇది..

ఇటీవలి కాలంలో ఇన్వెస్టర్లకు పెద్ద ఎత్తున లాభాలను ఆర్జించి పెట్టిన మల్టీ బ్యాగర్ లలో పీటీసీ ఇండస్ట్రీస్ ఒకటి. ఈ కంపెనీ దలాల్ స్ట్రీట్ లో లేటెస్ట్ మల్టీబ్యాగర్ స్టాక్ గా అవతరించింది, ఇది పెట్టుబడిదారులకు ఐదేళ్లలో 7,500% పైగా రాబడిని అందించింది. ఐదేళ్ల క్రితం కంపెనీలో ఇన్వెస్టర్లు పెట్టిన రూ.లక్ష పెట్టుబడి ఇప్పుడు రూ.76 లక్షలకు చేరింది. ప్రస్తుతం ఈ కంపెనీ షేరు విలువ రూ.11,675 స్థాయికి చేరువలో ఉంది. పీటీసీ ఇండస్ట్రీస్ షేరు ధర గత ఏడాది 77 శాతం, అంతకుముందు ఏడాదిలో 102 శాతం పెరిగింది.

2019 లో రూ. 150..పీటీసీ ఇండస్ట్రీస్ షేరు ధర 2019 డిసెంబర్లో ట్రేడైన రూ.150 స్థాయి నుంచి 7,500 రెట్లు పెరిగింది. కంపెనీ ఇప్పటికే బలమైన పెట్టుబడిదారుల ఆసక్తిని కలిగి ఉన్నప్పటికీ, రక్షణ రంగంలోకి కూడా అడుగుపెట్టడం వల్ల కంపెనీ మరింత వృద్ధి చెందే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.పీటీసీ ఇండస్ట్రీస్ అక్విజిషన్ వివరాలుపీటీసీ ఇండస్ట్రీస్ ఇటీవల ట్రూక్ ప్రెసిషన్ సొల్యూషన్స్ కొనుగోలు పూర్తయినట్లు ప్రకటించింది. నేషనల్ సెక్యూరిటీ అండ్ ఇన్వెస్ట్మెంట్ యాక్ట్ 2021 కింద యునైటెడ్ కింగ్ డమ్ యొక్క సంబంధిత అథారిటీ నుండి అవసరమైన ఆమోదం పొందిన తరువాత, సెక్యూరిటీస్ పర్చేజ్ అగ్రిమెంట్ (ఎస్పిఎ) ప్రకారం ఇతర షరతులను నెరవేర్చడం ద్వారా అక్టోబర్ 18, 2024 నాటి వాటా కొనుగోలు ఒప్పందానికి అనుగుణంగా ట్రూక్ ప్రెసిషన్ సొల్యూషన్స్ లో 100% వాటా కొనుగోలు పూర్తయినట్లు పిటిసి ఇండస్ట్రీస్ డిసెంబర్ 19 న విడుదల చేసిన ప్రకటనలో ఎక్స్పెంజీలు, పెట్టుబడిదారులకు తెలియజేసింది.ముందు ముందు మరింత పైకిఐసిఐసిఐ సెక్యూరిటీస్ విశ్లేషకులు ఈ కొనుగోలుపై వ్యాఖ్యానిస్తూ, "మా అంచనాలో ట్రూక్ ప్రెసిషన్ సొల్యూషన్స్ అధునాతన మెషినింగ్ టెక్నాలజీ టైటానియం, సూపర్‌అలోయ్ కాస్టింగ్ లలో పిటిసి ఇండస్ట్రీస్ సామర్థ్యాలను భర్తీ చేస్తుంది. దీనివల్ల పీటీసీ తన వినియోగదారులకు పూర్తి పరిష్కారాలను అందించగలదు. అదే సమయంలో ఏరోఫోయిల్స్ తో సహా సంక్లిష్ట కాస్టింగ్ల తయారీ ప్రక్రియపై పూర్తి నియం్ర తణను కలిగి ఉంటుంది" అని వివరించారు. అంతేకాకుండా, ఈ కొనుగోలు భారతదేశంలో అభిప్రాయపడింది.

బీసీసీఐకి శ్రేయాస్ అయ్యర్ క్లియర్ మెసేజ్.. 50 బంతుల్లో 10 సిక్సర్‌లతో సెంచరీ

ఈ ఏడాది ప్రారంభంలో సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి తనను తొలగించిన బీసీసీఐ శ్రేయాస్ అయ్యర్ ఓ క్లియర్ మెసేజ్ ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీ అద్భుత సెంచరీ ద్వారా ఈ మెసేజ్ పంపాడు. ముంబై జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన అయ్యర్.. కేవలం 50 బంతుల్లో సెంచరీ బాది తన జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపాడు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం కర్ణాటక జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అయ్యర్ ఈ ఘనత సాధించాడు.కర్ణాటకతో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబైకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఏడు పరుగుల వద్ద వికెట్ పడింది. అయితే రెండో వికెట్‌కు ఆయుష్ మాత్రే (78), హార్దిక్ తమోర్ (84) 141 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి ముంబైకి బలమైన పునాది వేశారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (114).. శివమ్ దూబే (63) తో కలిసి 148 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే 36 బంతుల్లో ఐదు సిక్సులు, ఐదు ఫోర్‌లతో 63 పరుగులు చేయగా, అయ్యర్ 55 బంతుల్లో 10 సిక్సర్‌లతో 114 పరుగుల రాబట్టాడు. 50 బంతులకే సెంచరీ పూర్తిచేశాడు.చాంపియన్స్ ట్రోఫీకి ముందు అయ్యర్ అద్భుత ప్రదర్శన బీసీసీఐకి క్లియర్ మెసేజ్‌గా చెప్పవచ్చు. సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో తనకు చోటు కల్పించాలని బీసీసీఐకి అయ్యర్ స్పష్టంగా సందేశం పంపినట్లయ్యింది. ఇదిలావుంటే ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో పంజాబ్ కింగ్స్ ఎలెవన్ ఫ్రాంచైజీ శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది.

కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌కు నోటీసులు.. 7 రోజుల్లో స్పందన లేకపోతే చట్టపరమైన చర్యలు

టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చెందిన ఓ పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. బెంగళూరు ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలోని ఎమ్‌జీ రోడ్డులో గల రత్నం కాంప్లెక్స్‌లో ఆరవ అంతస్తులో ఉన్న ఈ రెస్టారెంట్ అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సహా ఎలాంటి అనుమతులూ లేకుండానే నిర్వహిస్తున్నారని సామాజిక కార్యకర్త వెంటకేష్ బెంగళూరు సివిల్ బాడీ ఫిర్యాదు చేశారు. ఫైర్ సేఫ్టీ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపిన బీబీఎంసీ అధికారులు.. ఆ ఫిర్యాదు నిజమేనని తేల్చారు. ఈ మేరకు నవంబర్ 29న కోహ్లీకి చెందిన ఆ పబ్‌కు నోటీసులు జారీ చేశారు.అయితే, పబ్ యాజమాన్యం నోటీసులకు స్పందించకపోగా దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. దీంతో అధికారులు కోహ్లీ పబ్‌పై మరోసారి చర్యలకు పూనుకున్నారు. ఈ మేరకు తాజాగా నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ఎన్‌వోసీని సమర్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, ఈ ఏడాది జులైలో కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు

పీఎఫ్ మోసం కేసులో.. మాజీ క్రికెటర్ ఊతప్పకు అరెస్టు వారెంట్ జారీ

బెంగుళూరు: మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్ ఇచ్చే అంశంలో అతను మోసానికి పాల్పడినట్లు తేలింది. అతనికి చెందిన బట్టల కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఖాతాల్లోకి పీఎఫ్ జమ చేయలేదు. అయితే 27వ తేదీ వరకు అతని టైం కల్పించారు. ఒకవేళ 24 లక్షల బకాయి చెల్లించకుంటే అతన్ని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి.బెంగుళూరుకు చెందిన సెంటౌరస్ లైఫ్ స్టయిల్ బ్రాండ్స్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆ కంపెనీ సుమారు 24 లక్షలు చెల్లించాల్సి ఉంది. కానీ ఆ డబ్బులు అతను చెల్లించలేదని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ సదాక్షరి గోపాల్ రెడ్డి తన అరెస్టు వారెంట్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగవ తేదీన ఆ వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్‌ను విత్‌డ్రా చేసినట్లు ఊతప్పపై ఆరోపణలు ఉన్నాయి. అయితే అతను ఉద్యోగుల అకౌంట్లలోకి నిధులను డిపాజిట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.పేద కార్మికుల పీఎఫ్ అకౌంట్లను సెటిల్ చేయని ఊతప్పను అరెస్టు చేయాలని లేఖలో కోరారు. భారత జట్టు తరపున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడాడు. ఐపీఎల్‌లో అతను పాపులర్ ప్లేయర్. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఊతప్ప 1183 రన్స్ చేశాడు. దాంట్లో ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.



ఆసియాకప్ టోర్నీ.. ఫైనల్‌కు దూసుకెళ్లిన యువ భారత్

సింగపూర్: అరంగేట్రం మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవా రం జరిగిన మ్యాచ్‌లో యువ భారత్ 4వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. టోర్నీలో అపజ యమెరుగని భారత్..తుది పోరులో నిలిచింది. తొలుత ఆయూశీ శుక్లా(4/10) ధాటికి లంక 20 ఓవర్లలో 98/9 స్కోరుకు పరిమితమైంది. ఈ యువ లెఫ్టార్మ్ స్పిన్నర్ ధాటికి లంక బ్యాటర్లు స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. కెప్టెన్ మనుడి నానయకర(33) టాప్‌స్కోరర్‌గా నిలిచింది.పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ ఆయూశి స్పిన్ మాయాజాలంతో చెలరేగడంతో లంక దగ్గర సరైన సమాధానం లేకపోయింది. ఓపెనర్లు సంజన(9), హిరుణి హన్సిక(2) 12 పరుగులకే పెవిలియన్ చేరగా, ఐదో వికెట్‌కు నానయకర, నిసానసల నెలకొల్పిన 22 పరుగుల భాగస్వామ్యం అత్యుత్తమమైంది.ఆయూశీకి తోడు పరునిక సిసోడియా(2/27) రెండు వికెట్లు పడగొట్టారు. ఆ తర్వాత 99 పరుగుల కోసం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 14.5 ఓవర్లలో 102/6 స్కోరు చేసింది. పరుగుల ఖాతా తెరువకుండానే ఐశ్వరి(0) ఔట్ కాగా, కమలిని(28) ఆకట్టుకుంది. టోర్నీలో తన సూపర్‌ఫామ్‌ను కొనసాగిస్తున్న తెలంగాణ యువ బ్యాటర్ గొంగడి త్రిష(32) అత్యధిక స్కోరుతో జట్టు విజయంలో కీలకమైంది. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ త్రిష తన ఇన్నింగ్స్‌లో 2 ఫోర్లు, 3 భారీ సిక్స్‌లతో అలరించింది. సనిక(4), కెప్టెన్ నికి ప్రసాద్(3), భవిక(7) విఫలమయ్యారు. ప్రభోద (3/16), గిమ్షాని (2/18) ఆకట్టుకున్నారు. నాలుగు వికెట్లతో విజయంలో కీలకమైన ఆయూశికి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.సంక్షిప్త స్కోర్లుశ్రీలంక: 20 ఓవర్లలో 98/9(నానయకర 33, నిసానసల(21), ఆయూశి 4/10, పరునిక 2/27),భారత్: 14.5 ఓవర్లలో 102/6 (త్రిష 32, కమలిని 28, ప్రభోద 3/16, గిమ్షాని 2/18)

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది : రామ్ చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు.
అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు."నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.

ఇకపై అలాంటి థంబ్‌నెయిల్స్ పెడితే అంతే.. యూట్యూబ్ హెచ్చరిక.!

ప్రముఖ ఓటీటీ వేదిక.. కంటెంట్ క్రియేట్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ తన ఖాతాదారులందరికి కొత్త గైడ్‌లైన్స్ జారీ చేసింది. ఇకపై కంటెంట్‌కి వ్యతిరేకంగా తప్పుదారి పట్టించే థంబ్‌నెయిల్స్ పెడితే ఖాతాలను తొలగించనున్నట్లు ప్రకటించింది.గతకొంత కాలంగా పలు యూట్యూబ్ ఛానల్స్ తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో యూజర్లను పక్కదారి పట్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం వ్యూస్ పొందడం కోసమే కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు క్లిక్‌బైట్ థంబ్‌నెయిల్స్, టైటిల్స్ పెడుతుంటాయి. అయితే ఇందులో ఏదైనా ఉంది అని యూజర్లు వీడియో ఓపెన్ చేసి చూస్తే.. అందులో వేరే సమాచారం ఉంటుంది. ముఖ్యంగా సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులకు సంబంధించిన విషయాలపై ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి.అయితే చేసింది.

'పుష్ప 2' సినిమాకి బాయ్ ఫ్రెండ్ వద్దనడంతో ఆత్మహత్య చేసుకున్న యువతి

పుష్ప 2 సినిమాకి వెళదాం అంటే బాయ్ ఫ్రెండ్ వద్దనడంతో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ ఘటన జరుగగా.. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. తెలుగులో కంటే నార్త్‌లోనే ఈ సినిమాని చూడటానికి జనాలు ఎక్కువగా క్యూ కడుతున్నారు.

అయితే ఈ సినిమా చూడటానికి తన ప్రియుడు నిరాకరించాడన్న కారణంతో ఒక యువతి సుసైడ్ చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. బనారస్ హిందూ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో చదువుతున్న 22 ఏండ్ల యువతి తన ప్రియుడితో కలిసి ట్రిప్? కోసం వారణాసి వెళ్లింది. ఇద్దరు కలిసి ఒక హోటల్‌లో దిగిన అనంతరం.. తనను పుష్ప 2 సినిమాకి తీసుకువెళ్లమని బాయ్ ఫ్రెండ్ కోరింది. అయితే ప్రియురాలి కోరికను అతడు నిరాకరించడంతో మనస్తాపం చెందిన యువతి.. హోటల్ మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు వెంటనే స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ఘటనపై పోలీసులు ప్రియుడిని అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు.

ఢిల్లీ హైకోర్టులో మోహన్ బాబుకు ఊరట.. ఇకపై అలా చేయడం కుదరదు!

ఇటీవలే వరుస వివాదాలతో వార్తల్లో నిలుస్తున్న టాలీవుడ్ సీనియర్ నటుడు మెహన్ బాబుకు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. మంచు ఫ్యామిలీ గొడవల నేపథ్యంలో తనపై తన కుటుంబంపై నెగిటివ్ ప్రచారాలతో పాటు కించపరుస్తూ పలు వెబ్‌సైట్‌లు కథనాలు ప్రచురించాయని.. ఈ విషయంలో తన

ఫోటోలు కానీ, వాయిస్‌ను కానీ గూగుల్, సోషల్ మీడియాలో వాడొద్దని ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు.అయితే ఈ పిటిషన్ శనివారం విచారణకు రాగా.. హైకోర్టు పరిశీలించి దీనిపై సానుకూలంగా స్పందించింది. ఇందులో భాగంగా.. మోహన్ బాబు కంటెంట్‌ను గూగుల్ నుంచి తొలగించాలని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. అంతేగాకుండా.. మోహన్ బాబు ఫోటోలను కానీ.. వాయిస్‌ను కానీ గూగుల్, సోషల్ మీడియాలో వాడోద్దని వెల్లడించింది.

ఓటీటీలోకి మలయాళం రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ మూవీ మూడు ప్లాట్‌ఫామ్స్‌లో స్ట్రీమింగ్

మలయాళం మూవీ తానారా థియేటర్లలో విడుదలైన నాలుగు నెలల తర్వాత ఓటీటీలోకి వస్తోంది. ఈ రొమాంటిక్ కామెడీ మూవీలో దీప్తి సతి, షైన్ టామ్ చాకో, అజు వర్గీస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు మలయాళం సీనియర్ డైరెక్టర్ హరిదాస్ దర్శకత్వం వహించాడు.మూడు ఓటీటీలలో.తానారా మూవీ డిసెంబర్ 27న ఓటీటీలోకి రాబోతోంది. ఓవర్‌సీస్‌లో సింప్లీసౌత్ ఓటీటీలో ఈ మూవీ స్ట్రీమింగ్ కాబోతోంది. అదే రోజు నుంచి మనోరమా మ్యాక్స్‌తో పాటు అమెజాన్ ప్రైమ్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఇండియన్ ఆడియెన్స్ ముందుకు ఈ రొమాంటిక్ కామెడీ మూవీ రాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.పాలిటిక్స్.ఆగస్ట్ నెలలో థియేటర్లలో రిలీజైన తానారా మూవీ మలయాళం ఆడియెన్స్‌ను మెప్పించింది. మంచి ఎంటర్‌టైన్‌మెంట్ మూవీగా మన్ననల్ని అందుకున్నది. పాలిటిక్స్ బ్యాక్‌డ్రాప్‌కు ఫ్యామిలీ ఎమోషన్స్ కామెడీ జోడించి దర్శకుడు హరిదాస్ తానారా సినిమాను రూపొందించారు.ఎమ్మెల్యేతో పెళ్లి.అంజలి (దీప్తి సతి) మాజీ హోమ్ మినిస్టర్ కూతురు. ఎమ్మెల్యే ఆదర్శ్‌తో ఆమె వివాహం జరుగుతుంది. ఆదర్శ్ జీవితంలో తాను కాకుండా మరో మహిళ ఉందని అంజలి అనుమానపడుతుంది. తనకు స్నేహితుడైన పోలీస్ ఆఫీసర్ ద్వారా ఆదర్శ్ చేస్తోన్న పనులపై సీక్రెట్‌గా ఎంక్వైరీ చేయిస్తుంటుంది అంజలి.ఆదర్శ్ ఓ మహిళను కలవడానికి గెస్ట్‌హౌజ్‌కు వెళ్లాడని తెలిసి అక్కడికి వస్తుంది అంజలి. అదే టైమ్‌లో ఓ దొంగ రహస్యంగా గెస్ట్‌హౌజ్‌లోకి ఎంటర్ అవుతాడు. ఆ తర్వాత ఏమైంది? అసలు ఆదర్శ్ లైఫ్‌లో ఉన్న మరో మహిళ ఎవరు? ఫ్యామ్‌హౌజ్‌లోకి వచ్చిన దొంగను అంజలి, ఆదర్శ్ పట్టుకున్నారా? లేదా అన్నదే ఈ మూవీ కథ.టాలీవుడ్‌లో వెబ్‌సిరీస్...తానారా మూవీలో హీరోయిన్‌గా నటించిన దీప్తి సతి టాలీవుడ్‌తో సినిమాలతో పాటు వెబ్‌సిరీస్‌లు చేసింది. మిస్ కేరళగా ఎంపికైన ఈ మ్యూటీ జాగ్వర్ మూవీతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైంది. తీరువీర్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన తెలుగు క్రైమ్ థ్రిల్లర్ కనిపించింది.

లీలా వినోదం రివ్యూ బిగ్‌బాస్ షణ్ముఖ్ లవ్‌స్టోరీ ఎలా ఉందంటే?

షణ్ముఖ్ జస్వంత్..యూట్యూబర్‌గా కెరీర్ మొదలుపెట్టాడు. బిగ్‌బాస్‌తో ఫేమస్ అయ్యాడు. అదే ఊపుతో హీరోగా ఎంట్రీ ఇవ్వాలని కలలు కన్నాడు. కానీ వివాదాలు, కేసుల కారణంగా అతడి డ్రీమ్ ఆలస్యమైంది. హీరోగా డైరెక్ట్‌గా సిల్వర్‌స్క్రీన్‌పై తన లక్ పరీక్షించుకోకుండా లీలా వినోదం పేరుతో ఓటీటీ మూవీ చేశాడు.ఈటీవీ విన్ ఓటీటీలో ఇటీవల ఈ మూవీ రిలీజైంది. ఫన్ లవ్‌స్టోరీగా తెరకెక్కిన ఈ మూవీకి పవన్ సుంకర దర్శకత్వం వహించాడు. మలయాళ బ్యూటీ అనఘా అజిత్ హీరోయిన్‌గా నటించింది. లీలా వినోదం మూవీతో హీరోగా షణ్ముఖ్ జస్వంత్ ఓటీటీ ప్రేక్షకుల్ని మెప్పించాడా? లేదా? అంటే?ప్రసాద్ లీలా ప్రేమకథ...పీఎమ్ఆర్‌కేవీ ప్రసాద్ (షణ్ముఖ్ జస్వంత్) డిగ్రీ చివరి ఎగ్జామ్ రాసి కాలేజీ బయట తాను ప్రేమించే అమ్మాయి లీలా కుమారి (అనఘా అజిత్) కోసం ఎదురుచూస్తుంటాడు. మూడేళ్ల నుంచి లీలాను ప్రేమిస్తోన్నా

ఆ విషయం ఆమెకు చెప్పలేకపోతాడు. తన ప్రేమను డైరెక్ట్‌గా చెప్పే ధైర్యం లేక స్లామ్ బుక్‌లో తన ఫోన్ నంబర్ రాసి లీలాకు ఇస్తాడు ప్రసాద్.ఆ తర్వాత లీలా అతడికి ఫోన్ చేస్తుంది. ఇద్దరి మధ్య కొన్నాళ్లు ఛాటింగ్ నడుస్తుంది. చివరకు తన ప్రేమను ఓ కవిత రూపంలో లీలాకు వ్యక్త పరుస్తాడు ప్రసాద్. కానీ లీలా నుంచి రిప్లై రాదు? ఆ తర్వాత ఏమైంది? ప్రసాద్ ప్రపోజల్‌కు లీలా రిప్లై ఎందుకు ఇవ్వలేదు? లీలా సమాధానం కోసం ఎదురుచూస్తూ ప్రసాద్ ఎలాంటి సంఘర్షణను ఎదుర్కొన్నాడు? అన్నదే లీలావినోదం మూవీ కథ.సోషల్ మీడియా లేని యుగంలో...ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియాతో పాటు వీడియో కాల్స్, టచ్ ఫోన్, ఇంటర్‌నెట్ లేని రోజుల్లో ప్రేమికులకు మధ్య వారధిగా స్లామ్స్ బుక్స్, గ్రీటింగ్ కార్డ్స్ ఎక్కువగా ఉపయోగపడేవి. అలాంటి టైమ్‌లో సాగే క్యూట్ లవ్‌స్టోరీగా లీలా వినోదం సాగుతుంది. అప్పుడప్పుడే మొబైల్స్ ఎంట్రీ ఇస్తోన్న టైమ్‌లో తన ప్రేమకు ఓ అమ్మాయి నుంచి ఎలాంటి ఆన్సర్ వస్తుందోనని ఓ యువకుడు కొన్ని గంటల పాటు పడే సంఘర్షణ, తపనను ఫన్, ఎమోషన్స్ జోడించి ఈ మూవీలో చూపించాడు డైరెక్టర్.నాచురల్ లవ్ స్టోరీ...సినిమాలా కాకుండా నిజంగానే అనిపిస్తుంది

రాత్రి 7 గంటలకు అల్లు అర్జున్ ప్రెస్ మీట్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ఈరోజు సాయంత్రం 7 గంటలకు ప్రెస్ మీట్ పెట్టనున్నాడు. పుష్ప 2 విడుదల సందర్భంగా.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి నేడు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఇదే విషయంపై అల్లు అర్జున్ నేడు రాత్రి 7 గంటలకు మీడియా ముందు స్పందించనున్నట్లు తెలుస్తుంది.అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతుందన్నారు. ఈ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని సీఎం ఆరోపించారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లలేదని.. బాధిత కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే.. సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని.. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్ను పోయిందా..? కాళ్లు పోయాయా? చేతులు పోయినవా..? కిడ్నీలు కరాబైనయా? ఎందుకు వెళ్లారు? అక్కడ ఒక తల్లి చనిపోం యింది.. కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు.. ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా? ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు.

మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ఆర్మాక్స్ అత్యంత ప్రేక్షకాదరణ పొందిన నటీనటుల జాబితాను ప్రకటించింది. ఇందులో టాలీవుడ్ నుంచి ప్రభాస్ మోస్ట్ పాపులర్ నటుడిగా నిలవగా.. హీరోయన్లలో సమంత టాప్‌లో నిలిచింది.ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నవంబర్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్, అల్లు అర్జున్, షారుక్ ఖాన్, ఎన్టీఆర్, అజిత్ కుమార్, మహేశ్ బాబు, సూర్య, రామ్ చరణ్, అక్షయ్ కుమార్‌లు ఉన్నారు.ఇక హీరోయిన్‌లలో సమంత మొదటి స్థానంలో ఉండగా అలియా భట్ రెండో స్థానంలో ఉంది. వీరి తర్వాత నయనతార, సాయి పల్లవి, దీపికా పదుకొనే, త్రిష, కాజల్ అగర్వాల్, రష్మిక మందన్నా, శ్రద్ధా కపూర్, కత్రినా ఖైఫ్ ఉన్నారు.

'బలగం' తర్వాత నాపై ఒత్తిడి పెరిగింది : వేణు ఎల్దండి

చిన్ననినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'బలగం' తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కమెడియన్ వేణు ఎల్దండి దర్శకత్వం (డెబ్యూ) వహించిన ఈ చిత్రంలో ప్రియదర్శి కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు.అయితే ఈ సినిమా అనంతరం అందరిచూపు దర్శకుడు వేణుపై పడిన విషయం తెలిసిందే. బలగం లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వేణు ఎలాంటి సినిమా తీయబోతున్నాడు అని సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తుండగా.. తన తర్వాతి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' అంటూ అందరికి షాక్ ఇచ్చాడు. అయితే 'ఎల్లమ్మ' అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎలా ఉండబోతుంది ఎవరు లీడ్ రోల్ చేయబోతున్నారు అనేది సస్పెన్స్‌గా మారింది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు దర్శకుడు వేణు. మీడియాతో మాట్లాడుతూ.."బలగం సినిమా హిట్ అయిన తర్వాత నా బాధ్యత మరింత పెరిగింది. అయితే అందరూ అనుకున్నట్లే బలగం తర్వాత వేణు ఏం తీస్తున్నాడు అనే ఒత్తిడి అయితే ఉంది. ఆ ప్రెషర్‌నే బాధ్యతలాగా ఫీల్ అవుతున్నాను. ఈ సినిమా వలన అందరూ ఫస్ట్ నన్ను ప్రేమించారు. ఇప్పుడు గౌరవిస్తున్నారు. దీన్ని మళ్లీ నిలుపుకోవాలని గ్యాప్ తీసుకుంటున్నాను. అందుకే ఎల్లమ్మ కథ లేట్ అవుతుంది. ఈ సినిమాలో కల్చర్ ఉంటది.. ఎమోషన్ ఉంటుంది. ఈ సినిమాపై న్యూ ఇయర్‌లో అప్‌డేట్ ఇస్తాము. దిల్ రాజు గారు ఈ సినిమాను నిర్మించబోతున్నారు" అంటూ వేణు చెప్పుకోచ్చాడు.

సినీ దర్శకుడు రాం గోపాల్ వర్మకు ఫైబర్‌నెట్ నోటీసులు

అమరావతి : సినీ దర్శకుడు రాం గోపాల్ వర్మపై ఏపీ ఫైబర్‌నెట్ నోటీసులు జారీ చేసింది. వైసీపీ హయాంలో రాం గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన 'వ్యూహం' సినిమాకు ఫైబర్ నెట్ నుంచి రూ.1.15 కోట్లు లబ్ధిపొందారంటూ ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ సంస్థ శనివారం మధ్యాహ్నం నోటీసులు జారీ చేసింది. ఆర్జీవీతో పాటు అప్పటి ఫైబర్ నెట్ ఎండీ, సహ పలువురికి నోటీసులు అందజేసింది.ఫైబర్ నెట్ నుంచి ఒక వ్యక్తి సినిమా చూస్తే కేవలం వంద రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అప్పటి వైసీపీ ప్రభుత్వం రూ.11 వేలు చొప్పున ఇవ్వడంపై నోటీసులు జారీ చేసింది. వ్యూహం సినిమాకు తగినన్ని వ్యూస్ లేకపోయినా ఫైబర్‌నెట్ నుంచి కోటీ 15 లక్షల రూపాయల మేర అనుచితంగా లబ్ధి పొందారని ఆరోపిస్తూ ఫైబర్‌నెట్ చైర్మన్ జి.వి.రెడ్డి ఆదేశాల మేరకు నాటి ఫైబర్‌నెట్ ఎండీ సహా ఐదుగురికి నోటీసులిచ్చారు.నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి పొందినందున 15 రోజుల్లోపు వడ్డీతో సహా మొత్తం చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వ్యూహం సినిమాకు వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా రామ్‌గోపాల్‌వర్మతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. సినిమాకు కేవలం 1863 వ్యూస్ ఉన్నాయని ఈ లెక్కన ఒక్కో వ్యూస్‌కు రూ. 11 వేల చొప్పున నిబంధనలకు విరుద్ధంగా చెల్లించారని వివరించారు.

రాజశేఖర్ రెడ్డి మరణించిన సమయం నుంచి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు 'వ్యూహం' చిత్రాన్ని తెరకెక్కించారు వర్మ. ఈ సినిమాలో కొన్ని సీన్స్ చంద్రబాబుతో పాటు మరికొందరి రాజకీయ నాయకుల పాత్రలు ఉన్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861